ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ఉదయం ★★ Telephone: 1343

చందారేట్లు

	పోస్టింగ్ ద్వారా రు. న. పై	పోస్టు ద్వారా రు. న. పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

మేనేజింగ్ డైరెక్టర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

INFORMATION CENTRE ANDHRA PRADESH

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆటోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 5 :: సంచిక 276 | విజయవాడ, ఏప్రిల్ 10, 1965 శనివారం | 6 పేజీలు :: 8 పైసలు

భారతీయ సరిహద్దు గస్తీకేంద్రంపై పాక్ సైనికుల దాడి

కంజార్‌కోట ప్రాంతంలో శుక్రవారం ఉదయం జరిగినట్టు లోకసభలో హోం మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9— కచ్—సింధు సరిహద్దులోని కంజార్‌కోట్ ప్రాంతంలో వున్న ఒక భారతీయ సరిహద్దు గస్తీ కేంద్రంపై నేటి తెల్లవారుజామున పాకిస్తాన్‌దళాలు దాడి చేసినట్టు వార్త చేరినదని కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోకసభలో ప్రకటించారు.

ఈ సాయంత్రం అయిదు గంటలకు శ్రీ నందా లోకసభలో ఈ విషయాన్ని గురించి ప్రకటిస్తూ యిలా అన్నారు:

"కంజార్‌కోట్ ప్రాంతంలోని మన గస్తీ కేంద్రాలలో ఒకదానిపై పాకిస్తాన్ దళాలు ఈ తెల్లవారుజామున దాడి చేసినట్టు వార్త చేరింది.

"పాకిస్తానీయులు ఇటీవల అక్రమంగా రెండు గస్తీ కేంద్రాలను నెలకొల్పిన ప్రాంతంలోనే ఈ సంఘటన జరిగింది.

"ఆత్మరక్షణ కోసం మన సరిహద్దు పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. ఉభయ పక్షాలలోను కొంత నష్టం సంభవించింది.

"అయితే వివరాలు యింకా అందవలసి వున్నది."

శ్రీ నందా తన ప్రకటనలో పాకిస్తానీ అధికారులు యీ మధ్యకాలం సింధు రేంజి రాజకోట రేంజి స్థానిక కమాండర్ల సమావేశం జరగాలని సూచించారని, అయితే పాకిస్తానీయులు కాల్పులు విరమిస్తేనే యీ సమావేశం జరగగలదని అన్నారు.

వెంటనే కాల్పులు విరమించాలని, అప్పుడు స్థానిక కమాండర్ల సమావేశం ఏర్పాటుచేయాలని పాకిస్తాన్‌కు సూచించవలసిందిగా మన అధికారులకు మనం సూచించామని నందా అన్నారు.

మార్చి మూడవ తేదీన ఇండియా ఒక ప్రతిపాదన చేస్తూ, పశ్చిమ పాకిస్తాన్ రేంజి డైరెక్టర్ జనరల్‌కు రాజకోట రేంజి డి.జి.ఐ.కి మధ్య చర్చలు జరగాలని సూచించినదని, ఆ ప్రతిపాదనకు పాకిస్తాన్ సమాధానం మీద నేడు, ఇప్పుడు పాకిస్తాన్ చేసిన ప్రతిపాదన నేడు అని నందా వివరించారు.

ఎప్పటి పరిణామాలను అప్పుడు లోకసభకు తెలియజేయగలమని, పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం సాధ్యమైన చర్యలన్నిటిని గైకొంటున్నదని హోంమంత్రి హామీయిచ్చారు.

శ్రీ నందా ఈ ప్రకటన చేయగానే ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలవర్షం కురిపించారు.

సరిహద్దు రక్షణ కృషిని పటిష్టం చేయడానికి ప్రభుత్వం ఏ చర్యలు గైకొనమన్నదని సభ్యులు అడిగారు.

తూర్పు, పశ్చిమ ప్రాంతాలు రెండింటిలోను పాకిస్తాన్ అంతకంతకు శత్రుచర్యలను ఎక్కువగా సాగిస్తున్నదని వారన్నారు

హోం మంత్రి నందా సమాధానమిస్తూ పాకిస్తాన్ పైకి ఏ సభ్యుల అభిప్రాయంతో ప్రభుత్వంపిలిపిస్తున్నదని, ఈసమస్యకు సంబంధించిన అన్ని అంశాలు ప్రభుత్వం దృష్టిలో వున్నవని అన్నారు.

"తమ దురాక్రమణను కప్పిపుచ్చుకొనడానికి ఉద్దేశించిన పథకం"

-జాన్సన్ ప్రకటనపై మాస్కో రేడియో వ్యాఖ్య

లండన్, ఏప్రిల్ 9—

వియత్నాంలో అమెరికా దురాక్రమణ చర్యలను ఖండిస్తున్న ప్రజలదృష్టిని మళ్ళించాలన్న లక్ష్యంతో ఆగ్నేయాసియా అభివృద్ధికి అంతర్జాతీయ కార్యక్రమాన్ని ప్రెసిడెంట్ జాన్సన్ సూచించారని మాస్కో రేడియో నిన్న వ్యాఖ్యానించింది.

మాస్కో రేడియో ఇంకా ఇలా వ్యాఖ్యానించింది:

"స్వతంత్ర దక్షిణ వియత్నాంపై ఉత్తర వియత్నాం దాడి చేసినదని ఎట్టి రుజువు లేకుండా జాన్సన్ ఆరోపించారు.

ఈ దురాక్రమణను అరికట్టాలన్న లక్ష్యంతోనే ఉత్తర వియత్నాంపై తాము బాంబులు వేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

"వియత్నాంలో త్వరలో శాంతి నెలకొనగలదన్న ఆశాభావాన్ని ఒకవైపున వెలిబుచ్చుతూనే సుదీర్ఘ పోరాటానికి సిద్ధంకావలసిందిగా ఆయన అమెరికన్‌లకు విజ్ఞప్తి చేశారు.

జాన్సన్ ప్రకటనకు జపాన్ సమర్థన

వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనాలన్న లక్ష్యంతో ఈ సమస్యపై చేపడుతూ చర్చలు జరపడానికి అమెరికా సిద్ధంగా వున్నదన్న ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటనను జపాన్ ప్రభుత్వం బలపరచింది.

బాల్టిమోర్‌లో జాన్సన్ ప్రసంగించిన కొద్ది గంటలకే జపాన్ ప్రభుత్వం అధికార ప్రకటన చేస్తూ వియత్నాంలో పోరాటం విస్తరించరాదన్నదే జపాన్ అభిప్రాయంకూడాయని పేర్కొన్నారు.

జపాన్ క్యాబినెట్ కార్యదర్శి హషిమోటో తన ప్రభుత్వం తరపున మాట్లాడుతూ ఆగ్నేయాసియా అభివృద్ధికి వందకోట్ల డాలర్లను ఖర్చుచేయగల సత్తా జాన్సన్ ప్రతిపాదనవల్ల కూర్చబడిందని పేర్కొన్నారు.

ఈ విషయంలో అమెరికాతో తాము పూర్తిగా సహకరించగలమని ఆయన అన్నారు. ఆగ్నేయాసియా ప్రజల ఆర్థిక పరిస్థితులపై ఆ ప్రాంతంలో శాంతి స్థాపన ఆధారపడి వున్నదని జపాన్‌కూడా విశ్వసిస్తున్నదని శ్రీ హోషి మోటో చెప్పారు.

బ్రిటన్ వైఖరి

వియత్నాం సంక్షోభంపై ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటనను బ్రిటిష్ ప్రభుత్వం జాగరూకతతో పరిశీలిస్తున్నదని నిన్న లండన్‌లో బ్రిటిషు ఉద్యోగులు చెప్పారు.

వియత్నాం యుద్ధంలో శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే నిమిత్తం ఆసియన్ దేశాలలో పర్యటించడానికి బ్రిటిష్ మాజీ విదేశాంగమంత్రి పాట్రిక్ గార్డన్ వాకర్ త్వరలో బయలుదేరనున్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం తరపున గార్డన్ వాకర్ 18 వ తేదీన బయలుదేరి సైగాన్, హనోయ్, పెకింగ్, మరికొన్ని ఆసియన్ రాజ్యాల రాజధానులను సందర్శించాలని అనుకొంటున్నారు.

అయితే డార్డెన్ వాకర్ పర్యటనపై వియత్నాం, చైనా ప్రభుత్వాల జవాబులకోసం బ్రిటిష్ ప్రభుత్వం వేచిస్తున్నదని లండన్ అధికారులు చెప్పారు.

సోవియెట్ ప్రధాని మికోయన్ హెచ్చరిక

మాస్కో, ఏప్రిల్ 9— ఉత్తర వియత్నాంపై అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణ చర్యలు శాంతియుత సహజీవనం ప్రాముఖ్యాన్ని తక్కువగా అంచనా వేస్తున్నదని, ఈ చర్యలు ప్రమాదకర పరిణామాలకు దారితీయగలవని సోవియెట్ యూనియన్ ప్రెసిడెంట్ మికోయన్ హెచ్చరించారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ శాంతియుత సహజీవనం కొన్ని సోవియట్ దేశాలపై దూరక్రమణను జాతీయ విమోచనోద్యమాల అణచివేతకు తోడ్పడినదని వ్యవహరించిన సమయంలో అది పూర్తి పొరపాటు కాగలదని మికోయన్ స్పష్టంచేశారు.

ప్రపంచపరిస్థితి ఈనాడు తిరిగి క్లిష్టంగాను, ఆందోళనకరంగాను మారినదని మికోయన్ చెప్పారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా దురాక్రమణను, దక్షిణ వియత్నాంలోవారి చర్యలను మొత్తం ప్రపంచం ఏవగించుకొంటున్నదని ఆయన అన్నారు.

ఈ పరిస్థితులలో అంతర్జాతీయ ఉద్రిక్తత సడలించడానికి శాంతికాముక దేశాలన్నీ సన్నిహితంకావడం అవసరమని సోవియెట్ ప్రెసిడెంట్ చెప్పారు.

ఈ విందుకు హాజరైన అమెరికన్ రాయబారి మికోయన్ దగ్గరకువెళ్ళి వియత్నాం సమస్య పరిష్కారానికి జాన్సన్ చేసిన తాజా సూచనను పరిశీలించవలసిందిగా కోరారు.

సమితి ఉపసంఘం సమావేశంలో సోవియెట్ ప్రతినిధి వ్యాఖ్య

వియత్నాం దురాక్రమణ విధానాలపై ప్రపంచ ప్రజల అభిప్రాయాన్ని అమెరికా మాటలు ఏ మాత్రం మోగించలేవని "దురాక్రమణ" అన్న పదాన్ని నిర్వచించడానికి సమితి నియమించిన ఉపసంఘం సమావేశంలో సోవియట్ ప్రతినిధి మోరజోవ్ అన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటనపై రష్యా మొట్టమొదటి అధికార వ్యాఖ్యానమని అనుకొంటున్నారు.

మోరజోవ్ తన ప్రసంగంలో యిలా అన్నారు:

"మాటలవల్ల ప్రయోజనం లేదు. శాంతి అవసరం. ఆగ్నేయాసియాలో అమెరికా చర్యలకు స్వస్తిచెప్పడం అవసరం"

అలీనదేశాల విజ్ఞప్తికి జాన్సన్ సమాధానం

వాషింగ్టన్, ఏప్రిల్ 9— వియత్నాం (మిగతా 8 వ పేజీలో)

పరిస్థితినిఎదుర్కొనడానికిప్రభుత్వం సాధ్యమైన అన్ని చర్యలు గైకొంటున్నదని వివరణ

చిన్నకార్ల ఉత్పత్తిలో సహకారానికి జర్మనీ సంస్థ ప్రతిపాదన

పరిశీలనలో కలదని లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9— చిన్న కార్ల (డి. కె. డబ్ల్యు) ఉత్పత్తి విషయమై జర్మనీ కంపెనీ చేసిన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో కలదని నేడు లోకసభలో పరిశ్రమల సహాయ శాఖమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ చెప్పారు.

ఈ కార్ల ఉత్పత్తి వ్యయం 2 500 రూపాయలకు కాగలదని అంచనావేసిన విషయం నిజమేనా? అట్లయితే ఏ నియోగింపబడగల ఈ కార్లను ఉత్పత్తి చేసేవిషయాన్ని పరిశీలిస్తారా? అని డాక్టర్ రామమనోహర లోహియా ప్రశ్నించారు.

డి.కె. డబ్ల్యు. ఉత్పత్తిదారులతో సహకారానికి సమీప భారతసంస్థ చేసిన ప్రతిపాదన పరిశీలనలో కలదని శ్రీ సింగ్ బదులు చెప్పారు.

ప్రారంభంలో శ్రీ జె. అల్వా అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ, కొన్నిరకాల దిగుమతులపై ఆంక్షలన్నీ మాటికి పది వంతుల కొన్నవి విధింపబడుతున్నట్టు ప్రకటించిన కారణంగా తన పై అదనపు పన్నుల భారం పడగలదన్న అభిప్రాయంతో కొందరు కార్ల ఉత్పత్తిదారులు ధరలను పెంచినారన్న విషయాన్ని ప్రస్తావించారు.

ప్రభుత్వామోదంకోసం ఎదురుచూడకుండానే వారు ధరలను పెంచివేసినట్టు మంత్రి ప్రకటించారు.

ఇండియాపై చైనా నిరాధార ఆరోపణలు

త్రోసిపుచ్చుతూ పెకింగ్‌కు ఢిల్లీ లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—

భారతీయ సైనికులు తమ భూభాగంలోకి ప్రవేశించారని, భారతీయ విమానాలు తమ గగనపరిధిని అతిక్రమించినవని ఆరోపిస్తూ చైనా ఇటీవల పంపిన లేఖను ఇండియా నిర్ద్వంద్వంగా తిరస్కరించింది.

గత జనవరి 18 వ తేదీన పెకింగ్ పంపిన లేఖకు సమాధానంగా ఇండియా ఈనెల రెండవ తేదీన ఇక్కడి చైనీస్ కార్యాలయానికి లేఖ అందజేసింది.

"వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న అభిలాషను వ్యక్తంచేస్తూ ఇండియా ఎంతో అత్యధికగౌరవంతో వున్నప్పటికీ భారత సైనికులు టిబెట్, సింకియాంగ్‌లోకి ప్రవేశిస్తున్నట్టు చైనా ఎప్పటికప్పుడు తప్పుడు ఆరోపణలు చేయడం విడ్డూరంగా వున్నది." అని ఇండియా తన లేఖలో పేర్కొన్నది.

ఈ లేఖలో ఇంకా ఇలా వివరించబడింది:

"ఇండియాపై ఆరోపణలు చేయడానికి శాంతకాలంగా ఇటువంటి పద్ధతులను పిల్లి ద్వారా ఇండియాపై వ్యతిరేక ప్రచారం చేయవచ్చునని చైనా ప్రభుత్వం వుద్దేశపట్టు కలవడుతున్నది."

"చైనా చేసిన ప్రతి ఆరోపణను తిరస్కరిస్తూ, ఇండియా సవివరంగా సమాధానం తెలిసింది.

ఆసియా-ఆఫ్రికా సమావేశం పెరొలాలని పెద్ద పెద్ద కబుర్లు చెపుతున్న చైనా ఇటువంటి నిరాధారమైన ఆరోపణలు చేయడం గర్హనీయమని ఇండియా తన లేఖలో పేర్కొన్నది.

శాంతిసంఘం ప్రతిపాదనలు

అంగీకరించాలని కోరుతూ నాగప్రవాస నాయకులకు త్వరలో లేఖ

కలకత్తా, ఏప్రిల్ 9 — నాగభూమి శాంతిసంఘం సభ్యుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్నరాత్రి ఇక్కడ మాట్లాడుతూ, శాంతిసంఘం ప్రతిపాదనలను అమోదించవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ, నాగప్రవాస నాయకులకు త్వరలోనే లేఖ పంపగలమని తెలియజేశారు.

నాగభూమిలో రాజకీయ పరిష్కారాన్ని త్వరగా సాధించాలని శాంతిసంఘం ఆతురత పడుతున్నదని ఆయన చెప్పారు.

జోర్హట్‌నుంచి ఇక్కడకువచ్చిన శ్రీ జయప్రకాశ్ నిన్నరాత్రి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు

తురవేశ్వర్, ఏప్రిల్ 9— ఒరిస్సా అసెంబ్లీలో స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ రాము ధ్ మిశ్రా తన ఉపనాయకత్వ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.

రష్యా-పాకిస్తాన్ సంబంధాలు

"పంచశీల" ప్రాతిపదికపై పెంపొందాలని మాస్కో

విందులో మికోయన్ ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 9 — అయూబ్‌ఖాన్ పర్యటన పాకిస్తాన్, రష్యాలమధ్య మరింత పరస్పరమైన సహకారానికి దారితీయగలదన్న అభిప్రాయాన్ని సోవియెట్ ప్రెసిడెంట్ మికోయన్ వెలిబుచ్చారు.

అయూబ్‌ఖాన్ గౌరవార్థం నిన్న క్రెమ్లిన్‌లో ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ మికోయన్ ఇంకా ఇలా అన్నారు

"మీరు సోవియెట్ యూనియన్‌లో వున్న స్వల్పకాలంలోను మా దేశం శాంతిస్థాపనకు జరపబడుతున్న కృషిని ప్రత్యక్షంగా చూసే అవకాశం మీకు లభించింది

"సోవియెట్‌యూనియన్, పాకిస్తాన్‌దేశాల మధ్య సంబంధాలు పంచశీల ప్రాతిపదికగా అభివృద్ధి చెందాలి,

"ఈసంబంధాలు ఈ ప్రాతిపదికపైనే అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాము".

అయూబ్ సమాధానం

అయూబ్ ఖాన్ తన సమాధానంలో ఇలా చెప్పారు:

సోవియెట్ యూనియన్ పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు కొన్ని సంవత్సరాలపాటు మనస్ఫూర్తి పూర్వకంగా లేనిమాట అంగీకరిస్తున్నాము అయితేసోవియెట్ యూనియన్ పట్ల పాకిస్తాన్‌కు ఎల్లప్పుడూ మైత్రీభావమే కలదని నేను హామీ యిస్తున్నాను.

"అన్ని దేశాలతోను శాంతియుత సహజీవనం నెరపాలన్నదే మా విధానం. అయితే మా పొరుగు రాజ్యాలకు సంబంధించినంతవరకు దీనికి మరింత ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నాము"

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ రష్యాలో చేసిన ప్రసంగాలలో వియత్నాంలో అమెరికా విధానాలను గురించి ప్రస్తావించలేదు.

నిరాడికేట్ బ్యాంకి చైర్మన్ డాక్టర్ టి. ఎం ఎ. పాయ్ సిద్ధి కి వ తేదీ సాయంకాలం మాట్లాడుతూ. పాశ్చాత్య దేశాలలోవలె ఇండియాలోని బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలలో స్త్రీలకు హెచ్చుగా ఉద్యోగాలివ్వాలని సూచించినట్టు కొట్టాయం వార్త.

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ త్రిలోక్‌సింగ్ మొన్న ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డితో కలిసి మెర్చల్ సమితి మత్స్యపరిశ్రమ కేంద్రాన్ని సందర్శించినప్పటి చిత్రం

సింహళ భారతీయులపై ఒప్పందం అమలులో చిక్కులు

తొలగించడానికి ఢిల్లీతో సంప్రతింపులు జరపాలని కొలంబో నిర్ణయం

కొలంబో, ఏప్రిల్ 9—

ఇండో-సింహళం ఒప్పందం అమలులో ఉత్పన్నమైన చిక్కులను తొలగించే నిమిత్తం భారతప్రభుత్వంతో తిరిగి సంప్రతింపులు ప్రారంభించాలని సింహళం ప్రభుత్వం భావిస్తున్నది.

సింహళంలోని భారతీయుల సమస్యకు సంబంధించి 1964 లో అప్పటి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే, ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ విషయాన్ని గవర్నర్-జనరల్ విలియమ్ గోపల్లవ నేటి ఉదయం పార్లమెంట్‌లో చేసిన ప్రసంగంలో వెల్లడించారు.

డల్లీ సేనానాయకే నాయకత్వాన కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెలువడిన మొట్టమొదటి విధాన ప్రకటన ఇదే.

శాస్త్రి-సిరిమావో ఒప్పందం అమలులో ఎట్టి చిక్కులు ఉత్పన్నమైనదీ గవర్నర్-జనరల్ స్పష్టంగా పేర్కొనలేదు

(1964 ఇండో-సింహళం ఒప్పందం ప్రకారం మూడు లక్షలమంది భారతీయులకు పౌరసత్వం మంజూరుచేయడానికి సింహళం అంగీకరించగా 15 సంవత్సరాల కాలంలో 525 వేల మందిని స్వదేశం రప్పించడానికి ఇండియా అంగీకరించింది)

విదేశాంగ విధానం

తమ ప్రభుత్వం విదేశాంగ విధానాన్ని గురించి చెబుతూ 1955 బాండుంగ్ మహాసభలో పేర్కొన్న అలీన విధానానికి కట్టుబడుండగలమని ఆయన పునరుద్ఘాటించారు.

అన్ని దేశాలతోను తమ ప్రభుత్వం స్నేహ సంబంధాలను కలిగివుండగలదని దేశం స్వాతంత్ర్యానికి, భద్రతకు ఎట్టి విఘాతం కలగకుండా చూడగలమని ఆయన చెప్పారు.

సంపూర్ణ, సమగ్ర నిరాయుధీకరణ సాధనకు తీసికొనే చర్యలను తమ ప్రభుత్వం బలపరచగలదని, అణ్వస్త్రాల వ్యాప్తిని వ్యతిరేకిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ, ప్రయివేటురంగాలు సమానంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం తోడ్పడగలదని ఆయన అన్నారు.

గవర్నర్ జనరల్ తన ప్రసంగం ప్రారంభంలో ప్రజాస్వామ్య సోషలిజం సూత్రాలకు అనుగుణంగా దేశపౌరులందరికీ కృషిచేయగల ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నట్టు మొన్న జరిగిన ఎన్నికలలో స్పష్టమైనదని పేర్కొన్నారు.

ప్రభుత్వం ప్రజల కోర్కెలను నెరవేర్చడానికి ప్రభుత్వం కొయ్యకట్టలా కృషిచేయగలదని ఆయన అన్నారు.

18 సంవత్సరాలు దాటిన ప్రతివ్యక్తికి మైనదని పేర్కొన్నారు.

ప్రధానికి అల్వారెస్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 — పార్లమెంట్ సభ్యుడు శ్రీ పీటర్ అల్వారెస్ నిన్న ఇక్కడ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొన్నారు. ఆయన ప్రధానితో గోవా సమస్యను గురించి చర్చించారు.

మహారాష్ట్రతో గోవా సత్వ విలీనీకరణకు నిర్ణయాన్ని తీసికొనవలసిందిగా ప్రధానిని శ్రీ అల్వారెస్ అభ్యర్థించినట్టు తెలుస్తున్నది.

గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు గవర్నర్ జనరల్ తెలియజేశారు.

ఈ కార్యక్రమం మూడేళ్ళలో పూర్తి కాగలదని, ఇది పూర్తి అయిన తర్వాత అక్రమంగా వలస వచ్చిన వారి విషయంలో తగు చర్యలు తీసికొనడం సాధ్యం కాగలదని ఆయన అన్నారు.

రేపే
బందరు - కృష్ణకిషోర్ టాకీస్‌లో
BM
తేనె మనసులు
తారల పరిచయం
11-4-1965 న మూడు ఆటలకు
ఈ చిత్రంలో నటించిన ముఖ్య నటీనటులు మీకు పరిచయం చేయబడతారు.
*
మీ ఆశీర్వాదాన్ని,
ఆనందాన్ని ఆశించే.....
బాబూ మూవీస్,
శ్రీ ఖలీంన్,
కృష్ణకిషోర్ టాకీస్.

లోకంతీరు

"అతను గ్రంథాలయోద్యమంలో చాలా పనిచేశాడు - అతను పుస్తకాలు పట్టుకెడితే మటుకు తిరిగి మనకిరావు"

1965 ఏప్రిల్ 10 శనివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
చైత్ర శుద్ధ నవమి
నవమి : వా॥ 2.57
పుష్యమి : సా॥ 5.53
వర్జ్యం: తె॥ 5.56 నుంచి

1965 ఏప్రిల్ 11 ఆదివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
చైత్ర శుద్ధ దశమి
దశమి : వా॥ 12.47
ఆశ్లేష : సా॥ 4.28
శేష వర్జ్యం : ఉ॥ 7.26 వరకు
,, తె॥ 3.48నుంచి 5.19వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మశూచి నిర్మూలన

మరొక సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్‌ను మశూచి పిశాచి నుంచి విముక్తం చేయడం సాధ్యమేనని మొన్న హైదరాబాదులో ముఖ్యమంత్రి ఆశాభావం వెలిబుచ్చారు. వారి ఉద్దేశం1966మేనాటికి మొత్తం రాష్ట్రంలోని ప్రజలందరికి టీకాలు వేసే కార్యక్రమం పూర్తవుతుంది. ఇది జరిగితే మశూచి నిర్మూలన జరిగినట్టే.

ఈ వ్యాధి ఎంత భయంకరమైనదో అంత తేలికగా నివారించడానికి, నిర్మూలించడానికి వీలైనది. అందుచేతనే ఆర్థికంగా పురోగతి చెందిన పాశ్చాత్య దేశాలలో దీన్ని నామరూపాలు లేకుండా తుడిచిపెట్టడం సాధ్యమైంది. ఇప్పుడిది ప్రధానంగా ఆసియా దేశాలనే పట్టుకుని పీడిస్తున్నది. ఆ దేశాల నుంచే ఇది ఇతర దేశాలకు ప్రాకుతున్నది. అందుచేత దీని నిర్మూలన కృషి ముఖ్యంగా జరగవలసింది ఈ దేశాలలోనే.

మశూచి నివారణ కృషి ఇండియాలో మూడవ ప్రణాళికా కాలంలోనే ప్రారంభమైంది. ఈ ప్రణాళిక ఆఖరు నాటికి మొత్తం దేశంలో ఈ కృషిని పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ కృషిలో రష్యా మొదలైన దేశాలు, ప్రపంచ ఆరోగ్య సమితి మనకు సహాయం అందజేయడం ఎంతైనా ముదావహం.

ఆంధ్రప్రదేశ్‌లో మశూచి నిర్మూలన పథకం ప్రారంభమై సుమారు రెండున్నర ఏళ్ళయింది. ఈ స్వల్ప కాలంలో నూటికి 53 వంతుల ప్రజలకు టీకాలు వేసే కార్యక్రమం పూర్తి అయిందంటే అది ప్రశంసించదగు విషయమే. ఈ కార్యక్రమం పూర్తిగా అమలు జరిగిన జిల్లాలలో ఫలితాలు సంతృప్తి కరంగా వుండడం, వ్యాధి అదుపులోకి రావడం కూడా గమనించదగిన విశేషం.

అయితే ఇంకా జరగవలసిన కృషి చాలా వుంది. ఇంకా దాదాపు సగం మంది ప్రజలకు టీకాలు వేసే కార్యక్రమం పూర్తి కావలసివుంది. మరొక ఏడాదిలోనే దీన్ని పూర్తి చేయాలంటే ఎంత భారీఎత్తున, ఎంత తీవ్ర స్థాయిలో ఈ కృషి జరగడం అవసరమో ఊహించుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఇందు కవసరమైన సిబ్బందిని, వాక్సిన్ మందును సేకరించడానికి శక్తి వంచన లేకుండా ప్రయత్నించాలి.

మశూచి నివారణ కేవలం సిబ్బంది, మందు వున్నంత మాత్రాన జరగదు. ప్రజల సహకారం కూడా పూర్తిగా లభించాలి. ఇప్పటికీ మన పల్లెటూళ్ళలో-పల్లెలలోనే కాదు, బస్తీలలో విద్యాధికులలో సయితం-మశూచి వ్యాధి నివారణ కృషిపట్ల ఒక నిర్లక్ష్య భావం వుంది; టీకాలు వేయించుకొనడం పట్ల ఒక భయం వుంది; ఈ వ్యాధిని ఏదో అమ్మవారుగా పరిగణించి దాన్ని ఔషధంద్వారా నివారించడం తప్పనే మూఢ విశ్వాసం వుంది. ఇవన్నీ తొలగితే తప్ప మశూచి నిర్మూలనకు ప్రభుత్వాలు చేస్తున్న కృషి సఫలంకాదు. ఇది అంటు వ్యాధి కనుక దాన్ని వ్యక్తిగత సమస్యగా కాక సామాజిక సమస్యగా పరిగణించాలి. ఆ దృష్టితో దాని నిర్మూలనకు ప్రతి వారు సహాయపడడం అవసరం.

అనుచిత ప్రవర్తన

మన లోకసభలో తరుచుగా కోరం, డెకోరం రెండూ లోపిస్తూ వుంటాయని ఒక చోట కిత్తవుంది. వీటిలో మొదటిది సభాకార్యక్రమాల నిర్వహణకు అవసరమైన సభ్యుల సంఖ్యకు సంబంధించినది కాగా, రెండవది సభా మర్యాదలకు సంబంధించినది. ఇటీవల ఈ రెండవదే తరుచుగా లోపించడం జరుగుతున్నది.

ఇందుకు ప్రధాన బాధ్యత సంయుక్త సోషలిస్టుపార్టీ దనడంలో సందేహంలేదు. రాష్ట్రపతిని అగౌరవ పరచడంలో నేమి, స్పీకర్‌ను ధిక్కరించడంలో నేమి, సభకు అమర్యాద కరంగా ప్రవర్తించడంలో నేమి ఈ పార్టీదే అగ్రతాంబూలం. సభలో గందరగోళం సృష్టించడం, వాకౌట్లు చేయడం, సభనుంచి బహిష్కరింపబడడం ఈ పార్టీ సభ్యుల ప్రధాన కార్యక్రమంగా పరిణమించినట్టు తోస్తుంది.

మొన్న లోకసభలో శ్రీ మధులిమాయే ప్రవర్తన ఇదే ధోరణిలో నడిచింది. ఫిజో చైనా పర్యటన వార్తలపై చర్చ జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వ విధానాన్ని విమర్శించడానికి ఆయన పరుషమైన, అమర్యాదకరమైన పదాలను ఉపయోగించారు. ఆయన ప్రవర్తనదుస్సహం కావడంతో లోకసభ ఆయనను రెండు వారాలపాటు సస్పెండు చేసింది.

సభా మర్యాదలను పాటించడంలో సహకారాన్ని అర్థిస్తూ ప్రధాని శాస్త్రి ఇటీవల ప్రతిపక్ష నాయకులతో చర్చలు కూడా జరిపారు. ఆయన కృషి ఫలించలేదనడానికి మొన్నటి సంఘటనే తార్కాణం.

ప్రజాస్వామ్యంలో తనకు నమ్మకం కలదని చెప్పుకొంటున్న ఒక పార్టీ సభ్యులు ఈ విధంగా ప్రవర్తించడం ఎంతైనా శోచనీయం. పార్లమెంటరీ సంప్రదాయాలను ఉల్లంఘించడం ప్రజాస్వామ్య లక్షణమెలా కాగలదో తెలియదు. ఈ మాదిరి ప్రవర్తన వారి పార్టీకిగాని, వారు సభ్యులైన సభకుగాని గౌరవ ప్రదంకాదు.

లాంకోట, ఏప్రిల్ 9—మెర్వాల్‌లోని ఒక మానె మిల్లులో అగ్నిప్రమాదం సంభవించింది. జానాపుడ్ ధోర్తీ, జట్‌పూరులనుంచి ఫైర్ ఇంజన్లు వచ్చాయి. మంటలను అదుపులోకి తెచ్చారు. అనేకమంది గాయపడ్డారు. నాలుగు లక్షల రూపాయలకుపైగా నష్టం జరిగిందని అంచనావేస్తున్నారు. అగ్ని ప్రమాద కారణం ఇంతవరకు తెలియలేదు.

రాష్ట్రాలలో గ్రామీణ విద్యుదీకరణ పథకాలు

ఒకేచోట ఎక్కువ గ్రామాలుగల ప్రాంతాలకు ప్రాధాన్యమివ్వాలని కేంద్రం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 9—

గ్రామీణ విద్యుదీకరణ పథకాలను అమలు జరపడంలో గొలుసు కట్టుగా ఒకేచోట గ్రామాలున్న ప్రాంతాలకు ప్రాధాన్యమివ్వాలని రాష్ట్రాలకు, కేంద్ర ప్రభుత్వం సూచించింది.

ప్రతి బ్లాకులోను 25 నుంచి 100 వరకు గ్రామాలు గొడుమకట్టుగా వున్న ప్రాంతాలకు ఆయా గ్రామాల జనాభా సంఖ్యతో నిమిత్తం లేకుండా విద్యుదీకరణ పథకాలు అమలు జరపాలని కేంద్రం సూచించింది. గ్రామాల మధ్య దూరం ఎక్కువలేకుండాను, గొట్టపుబావుల ద్వారా ఇరిగేషన్ అవకాశాలు హెచ్చుగాను వున్న వ్యావసాయక బ్లాకులకు కూడా విద్యుచ్ఛక్తిని వరహా చేయాలని కేంద్రప్రభుత్వం తెలిపింది.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి విస్తరణ కార్యక్రమం వక్రమంగా జరగడంలేదని, విద్యుచ్ఛక్తి లైనుకు సమీపంలోవున్న గ్రామాలకు బదులు దూరంగావున్న గ్రామాలకు విద్యుచ్ఛక్తి వరహా చేస్తున్నారని మొదలైన ఫిర్యాదులతో ఆంధ్రప్రదేశ్ శాసన సభలో అనేక విమర్శలు వస్తున్నదృష్ట్యా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు చేసిన సూచనలను ఇక్కడ పునరుక్తి చేయడమైనది.

గ్రామీణ విద్యుదీకరణ పథకాలకు ఋణ సహాయం అందజేయగలనని భారత ప్రభుత్వం ప్రకటించింది.

గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాలను సమర్థంగా అమలు పరచడానికి వీలుగా, లైన్‌మెన్, గాంగ్ నాయకుల వంటి ఉద్యోగులకు తగు శిక్షణసౌకర్యాలు కలిగించాలనికూడా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

గ్రామీణ విద్యుదీకరణ పథకాలను సిద్ధంచేయడానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ప్రధాన కార్యాలయాలలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని కూడా సూచించబడినది.

మంత్రుల ఆస్తులు ప్రకటించాలని కోరేతీర్మానం

ఉత్తరప్రదేశ్ విధానసభ తిరస్కృతి

లక్నో, ఏప్రిల్ 9 — రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు తమ పదవి చేపట్టినప్పుడు అతర్వాత సంవత్సరానికొకసారి తమస్థిరచరాస్తులు, ఏ మేరకు వున్నవో ప్రకటించాలని కోరుతున్న అనధికార తీర్మానం నిన్న ఉత్తరప్రదేశ్ విధాన సభలో వీగి పోయింది.

జనసంఘం సభ్యుడు శ్రీ ముకుట్ బిహారీలాల్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానం 67-38 ఓట్ల శేషతో ఓడి పోయింది.

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ బనారసీదాస్ ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ అవసరమైన చర్యలు తీసుకోనాలని భావించే సరకు సమాజంలో ప్రస్తుతమున్న విధానాన్ని మార్పు చేయడానికి చట్టబద్ధమయిన చర్యలు గైకొనరాదని చెప్పారు.

ఈ తీర్మానంలోని అంశాలను, ఉద్దేశాలను తాను అంగీకరిస్తున్నానని, కాని ఇటువంటి తీర్మానాలను ఆమోదించినంతమాత్రవల్ల ఏదైనా మంచి చేకూరగలదని చెప్పడం సందేహాస్పదమైన విషయమేనని మంత్రి పేర్కొన్నారు.

రైలు ప్రయాణంలో మరణించిన వ్యక్తి

శ్రీ భనాత్ మృతదేహాన్ని సదరన్ ఎక్స్‌ప్రెస్‌లో కనుగొన్న వైనం

మద్రాసు, ఏప్రిల్ — 9 నిన్న ఇక్కడికి చేరిన సదరన్ ఎక్స్‌ప్రెస్ మొదటి తరగతి కంపార్టుమెంట్‌లో అలహాబాద్ పౌర విమాన కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ ఏ. హెచ్. భనాత్ మృత దేహం కనుగొనబడింది.

శ్రీ భనాత్ ప్రయాణం చేసిన కంపార్టుమెంట్‌లో ఆయన ఒక్కడే వున్నాడు. ఎన్నిసార్లు తలుపు కొట్టినా ఎట్టి జవాబు రాకపోవడంతో పోలీసులు తలుపు వగలకొట్టారు. మృత దేహాన్ని జనరల్ ఆసుపత్రి మార్చురీకి పంపారు.

నేటి ఉదయం శవపరీక్ష జరిపారు. మరణం సహజమైన కారణాలవల్లనే సంభవించినట్లు నిర్ణయించారు.

శ్రీ భనాత్ వయస్సు 50 సంవత్సరాలు. ఆయనకు భార్య కుమారుడు వున్నారు. ఆయన మృతదేహాన్ని నేటి సాయంకాలం అలహాబాద్‌కు తినికొని వెడుతున్నారు.

ఢాకా, ఏప్రిల్ 9— పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. గుప్తా నిన్న ఇక్కడకు వచ్చారు.

తూర్పు పాకిస్తాన్, పశ్చిమబెంగాల్ కార్యదర్శుల సమావేశం జరగాలన్న ప్రతిపాదన మార్చి 22 వ తేదీన ఇండియా చేసిన చర్యకు సమాధానంగా వుంది.

"షేక్ రాజ్యం" స్థాపించాలని అబ్దుల్లా కల

ఫలించబోదని కాశ్మీర్ మంత్రి శ్రీ తరీఖ్ ఉద్ఘాటన

బొంబాయి, ఏప్రిల్ 9 — ఇండియాకు శత్రువులుగా వున్నవారితోను, దురాక్రమణదారులతోను చేతులుకలిపి, వారి సహాయంతో కాశ్మీర్‌లో "షేక్‌రాజ్యం" స్థాపించాలని షేక్ అబ్దుల్లా కాంక్షిస్తున్నాడని కాశ్మీర్ సమాచారశాఖ మంత్రి శ్రీ ఎ. ఎమ్. తరీఖ్ నిన్న ఇక్కడ విమర్శించారు.

"షేక్ రాజ్యాన్ని" స్థాపించాలని తాను కంటున్న కల నిజం కావాలన్న ఉద్దేశంతో పశ్చిమాసియా దేశాలలోని ముస్లిములను మోసం చేయడానికి అబ్దుల్లా ప్రయత్నిస్తున్నాడని ఆయన అన్నాడు.

కాని అబ్దుల్లా ప్రయత్నం నిష్ఫలంకాక తప్పదన్నాడు.

ఇండియా అనుసరిస్తున్న ఆలీనవిధానం గిట్టని కొన్ని దేశాల సహాయంతో, అబ్దుల్లా లోగడ ఒకసారి ఇండియాకు వ్యతిరేకంగా కుట్ర చేశాడని కాని ఆ కుట్రను భారత ప్రజలు భగ్నంచేశారని శ్రీ తరీఖ్ చెప్పారు తిరిగి ఇప్పుడు, పాకిస్తాన్‌తోను దానికొత్త మిత్రదేశమైన చైనాతోను కలసి అబ్దుల్లా కుట్ర పన్నుతున్నాడని ఆయన పేర్కొన్నారు.

షేక్ అబ్దుల్లా ప్రవర్తనవల్ల అతనికార్యకలాపాలవల్ల విదేశాలలో ఇండియాకుగల గౌరవప్రతిష్ఠలు దెబ్బతినలేదని శ్రీ తరీఖ్ ఉద్ఘాటించారు.

అరబ్ దేశాల వారికి ఇండియా పట్ల పూర్తి సుహృద్భావం కలదని, తాను అరబ్ దేశాలలో ఇటీవల పర్యటించిన సందర్భంలో పైవిషయాన్ని గుర్తించానని ఆయన తెలిపాడు.

భారత ప్రభుత్వం తనపట్ల చూపిన ఔదార్యాన్ని అబ్దుల్లా కించపరచాడని, ఆయన విదేశాలకు వెళ్ళేముందు, తాను ఎట్టిరాజకీయ కార్యకలాపాలలోను లేమగానని భారతీయ నాయకులకు హామీ యిచ్చారని, కాశ్మీర్ మంత్రి తెలియజేశారు.

"శాసన సభలో ప్రభుత్వంపై విమర్శ చేయడం తగదు"

పార్టీసభ్యులకు మైసూరు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

బెంగుళూరు, ఏప్రిల్ 9— మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప శాసన సభలలో బాహాటంగా పరిపాలనపై విమర్శలు చేయరాదని కాంగ్రెసుపార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

భూమిశిస్తు హెచ్చించడానికి సంబంధించిన వివాదాస్పదమైన ప్రతిపాదనల గురించి చర్చించేనిమిత్తం కాంగ్రెసు పార్టీ సమావేశం జరిగింది.

పార్టీ సభ్యులకు ఏవైనా పాలక బాధకాలు వుంటే వాటిని గురించి పార్టీ సమావేశాలలో తెలియజేయాలని, అలాకాకుండా శాసన సభలలో వాటిగురించి పేర్కొనడం పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంకాగలదని శ్రీ నిజలింగప్ప వివరించారు.

అహమ్మదాబాద్ ఎన్నికల ఫలితాలు

ప్రకటించిన 61 స్థానాలలో 32 పరిషత్ కైవసం

అహమ్మదాబాద్, ఏప్రిల్ 9— అహమ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికలలో ఇంత వరకు 61 స్థానాల ఫలితాలు ప్రకటితమైనాయి. మహాగుజరాత్ జనతా పరిషతుకు 32 స్థానాలు లభించాయి.

నవగురు రిపబ్లికన్లు, నలుగురు ఇండిపెండెంట్లు పరిషత్ మద్దతుతో గెలుపొందారు.

కార్పొరేషన్ మొత్తం సభ్యులసంఖ్య 78. ఇంకా 17 స్థానాల ఫలితాలు తెలియవలసి వున్నది.

ఇప్పటి పార్టీల బలాబలాలిని,
పరిషత్ 32, కాంగ్రెసు 10 ప్రజా సోషలిస్టుపార్టీ 6, రిపబ్లికన్లు 4, ఇండిపెండెంట్లు 9.

ఏప్రిల్ 24 నుంచి 26 వ తేదీవరకు పాట్నాలో జరగనున్న అఖిలభారత హిందూ మహాసభకు దేశమంతటి నుంచి దాదాపు అయిదు వందలకుపైగా ప్రతినిధులు హాజరౌతారని భావిస్తున్నారు.

వియత్నాంలో అమెరికా ఓటమి తథ్యం

వార్సా సభలో బ్రెజ్నేవ్ ఉద్ఘాటన

వార్సా, ఏప్రిల్ 9—

వియత్నాంలో అమెరికా విధానాలను సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ నిన్న ఖండిస్తూ అమెరికన్లు ఓడిపోయి, సిగ్గుతో వియత్నాంనుంచి ఉపసంహరించుకొనగలరని చెప్పారు.

సోవియెట్-పోలెండ్ మైత్రి ఒప్పందంపై సంతకాలు జరిగిన తర్వాత ప్రసంగిస్తూ సామ్రాజ్యవాదం విషయం పాదించ జాలదని, దాని చెడుగులకు తరతరాలుగా ప్రజలు గుర్తుంచుకొనగలరని ఆయన అన్నాడు.

వియత్నాం ప్రజలకు గణనీయమైన సహాయం అవసరమని ఆయన చెప్పారు.

సోషలిస్టు ప్రపంచంలో విదేశాలను తమ ప్రయోజనాలకు వినియోగించుకొనడానికి సామ్రాజ్యవాదులు ఎత్తుగడలను గురించి ప్రస్తావిస్తూ బ్రెజ్నేవ్ ఇలా అన్నారు :

"సామ్రాజ్యవాదాన్ని ఓడించి ప్రపంచంలో కమ్యూనిజంవిది పైచేయి కావడానికి ప్రస్తుతం కమ్యూనిస్టు ఉద్యమంలో గల విదేశాలన్ అధిగమించడం అవసరం,

"సామ్రాజ్యవాదంపై పోరాటంలో సోషలిస్టు దేశాల మధ్య సహకారాన్ని పన్నుగిలరాదు.

"పశ్చిమ బెర్లిన్ తూర్పు జర్మనీ భూభాగంలో వుంది. అది పశ్చిమ జర్మనీలో భూభాగం కాదు. ఈ విషయం పశ్చిమ జర్మనీ పార్లమెంట్ సభ్యులకు తెలుసు"

"శాసన సభల హక్కుల తగ్గింపు ప్రశ్న లేదు"

సుప్రీంకోర్టు నిర్ణయంపై యు. పి. అడ్వకేట్ జనరల్ వ్యాఖ్య

లక్నో, ఏప్రిల్ 9— ఉత్తర ప్రదేశ్ అడ్వకేట్-జనరల్ శ్రీ కె. ఎల్. మిశ్రా నిన్న విధాన పరిషత్‌లో మాట్లాడుతూ తమ హక్కుల విషయమై శాసనసభ్యులకు ఎట్టి భయసందేహాలు వుండరాదని అవసరం లేదన్నారు.

హైకోర్టుకు, శాసనసభకు మధ్య ఉత్పన్నమైన వివాదంపై సుప్రీంకోర్టు నిర్ణయం పరిణంగా శాసనసభల హక్కులను తగ్గించడమో, వాటిఅధికారాలలో లోటుకు కలగించుకొనడమో జరగబోదని ఆయన చెప్పారు.

సుప్రీంకోర్టు నిర్ణయంపై మూడు రోజుల వర్షం జరిగిన సందర్భంలో శ్రీ మిశ్రా తన అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ, సభ వెలుపల శాసన సభ్యుడుకాని పౌరుడు శాసన సభా హక్కులకు భంగం కలిగించినప్పుడు ఉత్పన్నం కాగల సమస్యపై ఆర్థుడు న్యాయమూర్తుల అభిప్రాయం వరిమితమైనదన్నారు

శ్రీ కేశవసింగ్ కేసు పరిస్థితులను ప్రత్యేక విషయాలను ప్రస్తావించడానికి ఏడవ న్యాయమూర్తి ప్రయత్నించారని సుప్రీం కోర్టుకు నివేదించిన అంశం సాధారణమైనదన్న అభిప్రాయాన్ని ఆయన కూడా ప్రకటించారని శ్రీ మిశ్రా వివరించారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు పార్టీ కార్యవర్గం ఎన్నికలు

తిరుగుబాటు వర్గం విజ్ఞప్తి

లక్నో, ఏప్రిల్ 9 — ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీలో తిరుగుబాటు వర్గం సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

ఏప్రిల్ 23 వ తేదీన జరగనున్న పార్టీ కార్యవర్గం ఎన్నికలను పర్యవేక్షణ జరిపే నిమిత్తం పరిశీలకుని పంపవలసిందిగా కాంగ్రెసు అధిష్ఠానవర్గాన్ని అభ్యర్థించడానికి ఈ సమావేశం నిశ్చయించింది.

ఈ ఎన్నికలను న్యాయంగా, విశ్వాసికంగా నిర్వహించవలెననుకున్న పక్షంలో రమణీయ బ్యాలెట్ పద్ధతిని వోటింగ్ జరిపించాలని కూడా ఈ సమావేశం కోరింది

ఈ మేరకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు ఒక టెలిగ్రామ్ పంపుతున్నట్లు తిరుగుబాటు వర్గం ప్రతినిధి ఒకరు చెప్పారు.

పార్టీ కిందటి సమావేశంలో సీ.వీ.విన్ శ్రీ బార్కీదాస్ అవలంబించిన వైఖరిపట్ల ఈ సమావేశంలో సభ్యులు తీవ్రఆక్షేపణ తెలిపారు.

తిరుగుబాటు దారుల కోరికలలో కొన్నింటిని అమోదించడంద్వారా పార్టీనాయకురాలు శ్రీమతి సుచేత కృపలానీ సృష్టించిన సుహృద్భావపూర్వక వాతావరణాన్ని కలుషితం చేయడం చీఫ్‌విప్ పదవిలో వున్న వ్యక్తికి తగినది కాదని వారు విమర్శించారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9— కంటి ఆపరేషన్ తర్వాత రాష్ట్రపతి రాధాకృష్ణన్ బాగా కోలుకున్నట్టు, తాను ఏప్రిల్ 19 వ ఇండియాకు తిరిగి వస్తానని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి లేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతి బాగా కోలుకున్నారన్న వార్త ఇక్కడ అందరకూ సంతోషాన్ని కల్గించింది

పరిశ్రమలలో విదేశ సహకారం

ప్రభుత్వం అప్రమత్తతతో వ్యవహరిస్తున్నదని లోకసభలో మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—

విదేశ సహకారం లభించిన సందర్భాలలో ఏ విధంగా ఆ కార్యక్రమం నిర్వహింపబడుతున్నదనే విషయం ప్రభుత్వం సర్వత్రా అప్రమత్తతతో పరిశీలిస్తున్నదని కేంద్ర పరిశ్రమలు, సప్లయి శాఖామంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ నేడు లోకసభలో వెల్లడించారు.

"భారతదేశ ప్రయోజనాలు దృష్టిలో వుంచుకోవడం జరుగుతుందని నేను హామీనిస్తున్నాను" అని ఆయన అన్నారు

శ్రీ హిరేన్ ముఖర్జీ ప్రశ్నకు జవాబుగా మంత్రి పైవిధంగా అన్నారు. ఇటీవల భారత దేశం సందర్శించిన అమెరికా పారిశ్రామిక వేత్తల బృందం విషయం శ్రీ హిరేన్‌ముఖర్జీ ప్రస్తావించి సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలకు విదేశ సహకారం ఏర్పాట్లు హానికరంగా వున్నవేమో అందనా వేయడం జరిగిందా అని ఆయన ప్రశ్నించారు.

అమెరికా పారిశ్రామికవేత్తలచే పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టే ఒప్పందాన్ని దేశీయ ప్రభుత్వం ఇంతవరకు అంగీకరించలేదని శ్రీ ఇంద్రజిత్‌గుప్త ప్రశ్నకు జవాబుగా శ్రీ సింగ్ తెలియజేశారు.

శ్రీ పి. సి. బారువా, తదితరులు ఇంతకు పూర్వం ఆడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ, కొత్తపరిశ్రమలను స్థాపించడానికి 500 ప్రతిపాదనలలో అమెరికా బృందం స్వదేశం వెళ్ళినదని, వారు వాటిని పరిశీలించి, నిర్ణయాలను తెలియజేయగలరని ఆయన అన్నారు. విదేశ పెట్టుబడికి సంబంధించిన సాధారణ విధానం గురించి వారు ఇండియాలో కేంద్రప్రభుత్వం ప్రతినిధులతో చర్చించారని ఆయన తెలిపారు.

తిరుగుబాటు కాంగ్రెసు వాదులతో ఆలిండియా పార్టీ

ఆంధ్రతో సహా మూడు రాష్ట్రాల సుముఖత

బెంగుళూరు, ఏప్రిల్ 9 — మైసూరు లెజిస్లేటర్ కాంగ్రెస్‌పార్టీలో తిరుగుబాటు వర్గానికి చెందిన సభ్యులు నిన్న రాత్రి ఇక్కడ సమావేశమై తమ భావి కార్యక్రమాన్ని గురించి చర్చించారు.

కొందరు ప్రముఖ ప్రతిపక్ష సభ్యులు ఈ సమావేశానికి హాజరయినారు.

కొత్త పార్టీని స్థాపించే నిమిత్తం ఏప్రిల్ 28 వ తేదీన ఇక్కడ సదస్సు ఏర్పాటు చేయడానికి ఈ సమావేశం నిశ్చయించింది. ఈ సదస్సుకు పరిశీలకులుగా హాజరు కావలసిందిగా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కేరళ తిరుగుబాటు కాంగ్రెసు వాదుల ప్రతినిధులను ఆహ్వానించగలరని తెలుస్తున్నది.

మైసూరు శాసనసభలోని ప్రతిపక్ష సభ్యులందరినికూడా ఆహ్వానిస్తారట.

మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్, కేరళరాష్ట్రాలనుంచి అఖిలభారత పార్టీ సంస్థాపనకోరతూ మాదనలు వచ్చినవన్న విషయాన్ని నిన్నటి సమావేశంలో తెలియజేశారట

ఏప్రిల్ 17వ తేదీన అసెంబ్లీ వాయిదపడేముందు ప్రభుత్వ పక్షాన్ని నడపనాడాలన్న సమస్యపై ఈ సమావేశంలో అసంపూర్తి చర్చ జరిగింది.

అరబ్ దేశాలలో ఇందిరా గాంధి పర్యటన

కయిరో, ఏప్రిల్ 9— భారత రేడియో సమాచారశాఖమంత్రిజీ శ్రీమతి ఇందిరాగాంధి అరబ్‌లీగ్ ఆహ్వానంపై వచ్చే వేసవిలో పెక్కు అరబ్ రాజ్యాలు పర్యటించవచ్చునని నే డిక్కడ తెలియవచ్చింది.

ఆమె పర్యటన కార్యక్రమానికి సంబంధించిన వివరాలను లీగ్ ప్రధానకార్యాలయంలో రూపొందిస్తున్నారు.

సాంస్కృతిక, శాస్త్రీయ రంగాలలో ఇండియా, అరబ్ దేశాలమధ్య సహకారాన్ని పెంపొందించడానికిగల మార్గాలను గురించి కూడా లీగ్ ప్రస్తుతం పరిశీలిస్తున్నది.

శ్రీ పి. వి. జి. రాజు స్విట్జర్లండ్ సందర్శన

నాలుగు నెలల విశ్రాంతి

హైదరాబాద్, ఏప్రిల్ 9— విద్యాశాఖా మంత్రి శ్రీ పి. వి. జి రాజు త్వరలో నేడాగు నెలల విశ్రాంతి కోసం స్విట్జర్లండ్ వెడుతున్నారు. గత మే లో చండీగఢ్ వద్ద జరిగిన ప్రమాదంలో శ్రీ రాజు తీవ్రమయిన గాయాలు తగిలాయి. ఆయన కోలుకున్నారు నిన్ననే విశాఖపట్నం నుంచి తిరిగి వచ్చారు.

వచ్చిన జర్మనీ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం నాయకుడు డాక్టర్ ఆజెన్‌రాల్ ఏప్రిల్ 7 వ తేదీ రాత్రి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, ఇండియాలో పెట్టుబడుల వాతావరణం చాల అనుకూలంగా వున్నదని చెప్పినట్టు బెంగుళూరు వార్త.

హైదరాబాద్‌లో ప్రపంచ జొన్నల సేకరణ కేంద్రం

ఏర్పాటుకు సిఫారసుచేస్తూ అఖిలభారత సమావేశం తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9— అఖిలభారత జొన్నల పరిశోధన సమీక్షల మూడురోజు సమావేశాలు నిన్నటితో పూర్తి అయినాయి

భారత ప్రభుత్వ వ్యవసాయ కమీషనర్ డాక్టర్ ఎస్. ఎం. శిక్కా అధ్యక్షతన సమావేశంవారు అనేక తీర్మానాలను ఆమోదించారు.

ఇటీవల విడుదల చేసిన మిశ్రమ జాతి జొన్నలు దేశంలో ఎక్కువ ప్రాంతానికి తగినవిగా ఉన్నందుకు సమావేశంవారు సంతృప్తిని వెల్లడించారు. ఇందు ఫలితం అధికంగా ఉంటుంది,

ఆంధ్రప్రదేశ్‌లో ఈరకం తుంగభద్ర ప్రాంతానికి, కర్నూలు, మహబూబ్‌నగర్, గుంటూరు, హైదరాబాద్, మెదక్, వరంగల్ జిల్లాలలోని వేలాది ఎకరాలకరీఫ్ ప్రాంతాలకు తగివున్నది. ఈ ప్రాంతాలలో ఎకరానికి అయిదువేల పౌనులు వంట ఈ మిశ్రమజాతి వల్ల లభిస్తుంది. వర్షాధారం భూములలో 2,500 పౌనులు ఎకరాకి లభిస్తుంది. శర్వాధారపు వల్లనేలలో దీనిని ముందు పండే వంటగా పెంచవచ్చు కోయడంమొత్తానికద్దు నేనిసరతమిశ్రమజాతివేసవివంట పిలకవంటకో సహాకలిపి నీటి పారదల కింద ఎకరాకి రెండు మిడి పౌనులు పండించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ డి. పుల్లారెడ్డి సూచనను సమావేశం వారు అంగీకరించారు. ప్రపంచ జొన్నల సేకరణ ద్వితీయ కేంద్రాన్ని ఈ విశ్వవిద్యాలయంలో నెలకొల్పాలని సిఫారసు చేశారు. పరిశోధనను కేంద్రీకరించడానికి హైదరాబాద్‌ను కూడా సిఫారసు చేశారు.

తెగుళ్ళ నివారణకు కూడా గల అవకాశాలను ఇక్కడ పరిశీలిస్తారు. ఫలసాయాన్ని పెంపొందించడానికి సంబంధించిన వివిధ తీర్మానాలను ఆమోదించారు.

లంచం పుచ్చుకొన్నందుకు పదవినుంచి తొలగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 9—విజయవాడలో ప్రభుత్వ అనువక్తి మాజీ సివిల్ అసిస్టెంట్ సర్జన్, ఆఫీసర్-ఇన్-ఛార్జీ డాక్టర్ ఎం. ఎస్. దాసన్నను లంచంపుచ్చుకుంటుండగా అవినీతి నిరోధక శాఖవారు పట్టుకున్నారు. సర్వీసు నుంచి తొలగించారని అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ శ్రీ విజయరంగం నిన్న ఇక్కడ తెలియజేశారు.

(1 వ పేజీ తరువాయి)

సమస్యపై అలీఖదేశాలు పంపిన సందేశానికి జాన్సన్ నిన్న సమాధానమిస్తూ ఈసమస్యపై బేషరతుగా చర్చలకు అమెరికా సిద్ధంగా వున్నదని పునరుద్ఘాటించారు.

దక్షిణ వియత్నాం విదేశీ జోక్యంనుంచి విముక్తి అయినవెంటనే అక్కడనుంచి తమ సేవలను ఉపసంహరించుకొనడానికి అమెరికా సిద్ధంగా వున్నదని జాన్సన్ తెలియజేశారు.

జాన్సన్ జవాబును నాలుగు అలీఖదేశాల రాయబారులకు విదేశాంగ మంత్రి రస్క్

ఇ బి — 2670/64.

టెండరు నోటీసు

17-4-1965 సాయంత్రం మూడు గంటలలోగా కమిషనర్‌కు చేరునట్లు ఈ దిగువ పనులకు నిర్ణీతఫారములలో సీలు పెండరులు కోరబడుచున్నవి. మున్సిపల్ కార్యాలయంలో ఆ రోజునే సాయంత్రం 3.30 గంటలకు కమిషనర్‌వారిచే పెండర్లు తెరువబడును. ఏ నిరమయిన కారణం తెలుపకుండా అంగీకరించుటకుగాని, లేదా దేనినైనా లేదా అన్ని టిని త్రోసివేయుటకు గాని పురపాలకసంఘం తగిన అధికారాన్ని కలిగియుంది. వ్రతిదానికి ఎడుకగా సూచించిన తరీఖును 16.4.1965 సాయంత్రం మూడు గంటలలోగా మున్సిపల్ ఫ్రెంకీలో చెల్లించి పెండరు ఫారములను పొందవచ్చును. మున్సిపల్ ఇంజనీర్ కార్యాలయంలో పనిచేసే ఏ రోజునయినా కార్యాలయకాలంలో కాంట్రాక్టు డాక్యుమెంట్లను చూడవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేట్ మొత్తం	పెండరు డిపాజిట్	తరువాత డిపాజిట్	పెండరుఫారం అరీదు
1.	ఎపిసిల్ స్టోర్సుకు సంగీత వస్తువుల సప్లయి	రు. 3,200/-	రు. 80/-	రు. 80/-	రు. 3/-

మున్సిపల్ కార్యాలయం,
విజయవాడ.
ది. 31—3—1965.

(సం) యం. ఎ. రహీమ్,
ఫర్ కమిషనర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజక్టు విభాగము)

శ్రీశైలము ప్రాజక్టు సర్కిలు (సివిలు)

శ్రీశైలము ప్రాజక్టు కాలనీ

టెండరు నోటీసు

నెం. 2/65-66

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన పెండర్లు శ్రీశైలము ప్రాజక్టు సర్కిల్ (సివిలు) సూపరింటెండింగు ఇంజనీరు వారిచే శ్రీశైలము ప్రాజక్టు కాలనీలో, వారి ఆఫీసునందు 7-5-65 తేదీ సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును.

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు కాలపరిమితి	ధరావత్తు	పెండరు ఫారముల అరీదు
1.	కృష్ణానదికి అడ్డముగా శ్రీశైలమువద్ద మేసనరీ డాము కట్టుట			
(ఎ)	అవసరమైన అన్ని వస్తువులు, లేబర్ లిప్టులతో సహా శ్రీశైలము డాము 15, 16 మరియు 17 నెంబరు బ్లాకులలో డాము మేసనరీ కట్టుట	11 మాసములు	రు. 30,700/-	రు. 30-60
(బి)	అవసరమైన అన్ని వస్తువులు, లేబర్ లిప్టులతో సహా శ్రీశైలము డాము 18 మరియు 19 నెంబరు బ్లాకులలో డాము మేసనరీ కట్టుట	11 మాసములు	రు. 25,400/-	రు. 30-60

సూచన :— ఎగువ (ఎ) (బి) పనులకు అవసరమగు మోర్టారు, మిక్చరువద్ద డిపార్టుమెంటు ద్వారా ఉచితముగా సరఫరా చేయబడును.

పెండరు ఫారములకు దరఖాస్తులు సూపరింటెండింగు ఇంజనీరువారి వర్కనల్ అసిస్టెంటుగారికి సంపుకొనవలెను. పెండరు ఫారము అరీదు పైన ఉదహరించిన విధముగా మార్కాపురములోని "స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా" బ్రాంచి మీదగాని లేక మార్కాపురంలో పబ్లిక్ హెల్త్‌లోగాని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డాము డివిజను I. శ్రీశైలము ప్రాజక్టు కాలనీవారిపేర "పి డబ్ల్యు III Other Remittances కాతాకు చెల్లించిన నదరు చెలాను దరఖాస్తుతో పంపుకొనవలయును.

పెండరు ఫారములకు దరఖాస్తులు 25-4-65 తేదీలోగా పంపుకొనవలెను.

పెండరు ఫారములు ఆఫీసు పనిచేయుకాలంలో 28-4-65 తేదీ తరువాత దొరుకును.

(సం) జె. రాజారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

శ్రీశైలము ప్రాజెక్టు సర్కిల్ (సివిలు)

శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ

టెండరు నోటీసు

నెం. 1/65-66

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన పెండర్లు నె 2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు సర్కిల్, (సివిలు) సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి ఆఫీసునందు 30-4-65 తేది సాయంత్రము 4 గంటలవరకు తీసికొనబడును.

వరుస నెంబరు	పని పేరు	కంట్రాక్టు కాలపరిమితి	ధరావత్తు	పెండరు ఫారముల అరీదు
1.	"చంద్రవాగు, దిండి" పనుల నుండి యినుక సరఫరా చేయుట		రూ.	రూ పై.
(ఎ)	చంద్రవాగు క్వారీ "A" నుండి మరియు దిండి రిజర్వాయరు పై భాగమున క్వారీ "A" నుండి యినుక తీసికొనివచ్చి శ్రీశైలము డామువద్ద క్రిష్ణానదికి ఇరుగట్టున + 1040 (వ్యూ పాయింటు) వద్దయు, ఎడమగట్టున + 1250 వద్దయు నిలువచేయుట,	11 మాసములు	13,100/.	20.40
(బి)	చంద్రవాగు క్వారీ 'B' నుండి మరియు దిండి రిజర్వాయరు పైభాగమున క్వారీ 'B' నుండి యినుక తీసికొనివచ్చి శ్రీశైలము డామువద్ద క్రిష్ణానదికి ఇరుగట్టున + 1040 (వ్యూ పాయింటు) వద్దయు, ఎడమ గట్టున + 1250 వద్ద నిలువచేయుట.	11 మాసములు	13,100/.	20.40

పెండరు ఫారములకు దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీరువారి వర్కనల్ అసిస్టెంటుగారికి పంపుకొనవలెను. పెండరు ఫారము అరీదు పైనుదహరించిన విధముగా మార్కాపురములోని "స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా" బ్రాంచి మీదగాని (లేక) మార్కాపురములో పబ్లిక్ హెల్త్‌లోగాని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డాము డివిజను నెం. I శ్రీశైలము ప్రాజెక్టు కాలనీవారిపేర "పి. డబ్ల్యు. III Other remittances" కాతాకు చెల్లించి నదరు దరఖాస్తులతో పంపుకొనవలెను.

పెండరు ఫారములకు దరఖాస్తులు 20-4-65 తేదీలోగా పంపుకొనవలెను.

పెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో 22-4-65 తేది తర్వాత యివ్వబడును.

(సం) జె. రాజారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు).
5—4—1965.

నెహ్రూ పేరిట వైద్యసంస్థ

హైదరాబాద్, బొంబాయి వాటితోపాటు ప్రారంభించే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9— స్వర్గీయ ప్రధాని నెహ్రూ పేరిట పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య శిక్షణ, పరిశోధనసంస్థ ఏర్పాటులో ఇండియాతో సహకరించడానికి కెనడా శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తున్నది.

ఈ సంవత్సరం జులైనాటికి ఈ సంస్థ ప్రారంభించడానికి అనువైన చర్యలను గైకొంటున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిణి ఇక్కడ సుశీలా నయ్యర్ ఒక్క లోకసభలో తెలిపారు.

హైదరాబాద్, బొంబాయిలలో ఏర్పాటు కేయ సంకల్పించిన మరికొండు పోస్టుగ్రాడ్యుయేట్ వైద్యశిక్షణ, పరిశోధన సంస్థతో కూడ వచ్చే విద్యాసంవత్సరంనుంచి ప్రారంభించవచ్చు. ఈరెండు సంస్థల ఏర్పాటులో బ్రిటన్ ఆసక్తిని చూపిస్తున్నదని డాక్టర్ నయ్యర్ అన్నారు.

హైదరాబాద్ రోటరీ క్లబ్బు సేవ

డాక్టర్ లక్ష్మీనరసయ్య ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9— రాజేంద్రనగర్ సమితి ప్రాంతంలో నిర్మించిన అయిదు స్కూలు భవనాలకు పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్యమొన్నప్రారంభోత్సవం చేశారు. పాఠశాలల కోసం ఈ భవనాలను హైదరాబాద్ రోటరీ క్లబ్‌వారు నిర్మించారు. సమాజానికి ఈ క్లబ్‌వారు చేస్తున్న సేవను మంత్రి ప్రశంసించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ 1950 లో అల్వార్‌లో వీరు స్థాపించిన ఆసుపత్రి ఇప్పుడు పెద్ద ఆసుపత్రిగా అభివృద్ధి చెందిందన్నారు.

హైదరాబాద్ రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ రామాచార్, హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ భోజరెడ్డి, శ్రీ పరమయ్య, శ్రీ వల్లారెడ్డి ఉపన్యసించారు.

క్లబ్‌కు చెందిన సంక్షేమ కమిటి తలపెట్టిన 24 స్కూల్ భవనాల నిర్మాణం ఈ సంవత్సరం ఆఖరుకే పూర్తి కాగలదని కమిటి ఆశిస్తున్నదని. శ్రీ కపాడియా అన్నారు. డాక్టర్ తిరుమలరావు వందన సమర్పణ చేశారు.

వేసవి సెలవల వైద్య శిబిరం

గాంధీ వైద్య కళాశాల విద్యార్థులచే వరంగల్ జిల్లాలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9— గాంధీ వైద్య కళాశాల విద్యార్థి సంఘంవారు మొట్టమొదటి సారిగా వేసవి సెలవలలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

వరంగల్లు జిల్లా మహబూబాబాద్ తాలూకా మల్యాల, పెద్దగూడ, అనంతారం గ్రామాలలో 16 వ తేదీ నుంచి ప్రారంభమయి వారం రోజులపాటు జరిగే ఈ శిబిరానికి 25 మందితో కూడిన బృందంవారు వ్యవస్థ దనేవ చేస్తున్నారు. ఇందులో వైద్య అధికారులు, హౌస్ సర్జన్లు, అక్కడ సంవత్సరం విద్యార్థులు వున్నారు. వీరికి సివిల్ సర్జన్ డాక్టర్ బి. ఎన్. మూర్తి నాయకత్వం వహిస్తున్నారు.

ప్రజారోగ్యశాఖ, వైద్య సర్వీసుల డైరెక్టర్ సహాయంతో అంటురోగాల నిరోధానికి సంబంధించిన, ఆరోగ్య విజ్ఞానాన్ని వివరించే చిత్రాలకు సంబంధించిన ఫిల్మ్‌లను అర్థ నైజర్లు ఏర్పాటు చేశారు.

ఈ బృందం మహిళా పర్యటకులు గ్రామాలలోని తల్లులకు శిశువుల పెంపకం విషయంలో జాగ్రత్తలు కలుగజేస్తారు.

వెసెక్టమీ పర్జికల్ యూనిట్‌ను స్టెరైజ్ చేయడానికి అనువుగా శిబిరంవద్ద ఉంచుతారు. ఈ విధంగా కుటుంబ నియంత్రణకు సహాయపడతారు. కుటుంబవారీగా వైద్య సర్వే చేస్తారు. శిబిరానికి అనుబంధంగావున్న పరిశోధనశాలలో అవసరమయిన పరిశీలనలు జరుపుతారు.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి

హైదరాబాద్, ఏప్రిల్ 9-సాంఘికసంక్షేమ శాఖామంత్రిణి శ్రీమతి టి. ఎన్ సదాలక్ష్మి 18 వ విజయవాడకు బయలుదేరుతారు. మైలవరంలో హరిజన కార్యకర్తల సమావేశానికి హాజరవుతారు. తిరువూరులో వ్యవసాయ కూలి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని ప్రారంభిస్తారు. మరుగోజాన గొల్లపల్లిలో హరిజన కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు. గుడివాడలో సాయంత్రం కృష్ణా జిల్లా షెడ్యూల్డు కులాల సంక్షేమ సమితి సమావేశాన్ని ప్రారంభిస్తారు 20వ తేదీన ఇబ్రహీంపట్నంలో కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొంటారు రాత్రికి రాజధానికి తిరిగివస్తారు.

సవరణ

ఈ నెల ఏడవ తేదీ "ఆంధ్రజ్యోతి" అయిదవ పేజీలో గల "పల్లెలు-బస్తీలు" శీర్షిక క్రింద ప్రచురితమైన విజయవాడ వార్తలో "శ్రీ ఎన్, ఎ. ఖాదర్ సాహెబ్" అనే పేరును "శ్రీ ఎన్. ఎ. మొయినుద్దీన్ ఖాదిరీ సాహెబ్" అని చదువుకొన ప్రార్థన.
—ఎడిటర్.

భావి భారతదేశంలో ఆంధ్రకు సముచిత స్థానం

అభించడానికి హిందీని అభ్యసించాలని హైదరాబాద్ సభలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 9—

భావి భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ సముచిత స్థానం అలంకరించడానికి హిందీ అధ్యయనం అవసరమని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ప్రాంతీయ భాషతో పాటు ఇంగ్లీషు, హిందీని అభ్యసించాలని ముఖ్యమంత్రి సూచించారు.

అప్పర్ జిలూమ్ బహుళార్థ సాధక హైస్కూల్ వారిశోత్సవంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు. కొత్తహైస్కూల్ నూతన భవనాలకు కూడ ఆయన శంకుస్థాపన చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న భాషా విధాన దేశానికంతటికి శ్రేయస్కరమని "భాషా సమస్యను సంకుచిత దృష్టితో చూడాలని మేము భావించడంలేదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ భాషా విధానాన్ని ప్రజలు గానవచ్చుట, విద్యావేత్తలు బలపరుస్తున్నారని ఆయన అన్నారు.

త్రిభాషా పథకాన్ని అమలు జరుపుకునుటకు ఆయన హైస్కూల్ మేనేజిమెంటును అభినందించారు.

రాష్ట్రంలో మతసామరస్యం వున్నదని ముఖ్యమంత్రి పేర్కొంటూ, అక్కడక్కడ స్వల్పస్థాయిలో రెచ్చగొట్టే చర్యలు జరిగినప్పటికి వివిధ మతాలప్రజలు సహనంతో వ్యవహరించినందుకు హర్షం ప్రకటించారు.

ఏదైనా ఒకమతానికి చెందినవారికిగాని, అల్పసంఖ్యాక మతస్తులకు గాని హాని జరగకుండా ప్రభుత్వం కొయకక్తులా కృషిచేయగలదని ఆయన హామీ నిచ్చారు. మత సామరస్యం పరిపూర్ణంగా వర్ధిల్లడానికి ప్రోత్సాహం లభించగలదని ముఖ్యమంత్రి అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో అన్నివర్గాల ప్రజలు ఉత్సాహంతో పాల్గొనడం అవసరమనీ అందుకు ఈ విధమైన వాతావరణం వుండాలని ఆయన అన్నారు.

విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ సంతృప్తికరంగా అభివృద్ధిజెందినదని, అయితే అత్యున్నత స్థాయిని హెచ్చించవలసిన అవసరత వున్నదని ఆయన అన్నారు. మూడవ ప్రణాళికలో విద్యారంగానికి కేటాయించినదానికంటె నాలుగవ ప్రణాళికలో రెండున్నర నుంచి మూడు రెట్లు అధికంగా వుండగలదని అన్నారు.

విద్యార్థులు జీవితంలో కొన్ని నిర్దిష్టమైన ఆశయాలను పెట్టుకోవాలని, వాటిని సాధించడానికి కృషిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. "పైరవి", పక్షపాతధిద్వారా ఆశించిన ఫలితాలను సాధించే రోజులు గతించాయని, కష్టించి పనిచేయడంపైననే ఎవరి భవిష్యత్తు అయినా ఆధారపడివున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

హైస్కూల్ పోటీలలో గెలుపొందినవారికి శ్రీమతి బ్రహ్మానందరెడ్డి బహుమతులను ప్రదానం చేశారు.

అమెరికా ప్రజలు విరాళమిచ్చిన నూనె అమ్మకం

ఒంగోలులో పట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, ఏప్రిల్ 9 — అమెరికా ప్రజలు విరాళంగా ఇవ్వగా బడిపిల్లల మధ్యాహ్నభోజనానికి వాడుతున్న వెజిటబుల్ నూనెను ఇక్కడి ఒక కిరాణా దాడివద్ద స్థానిక ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. రాధాకృష్ణమూర్తి ఇటీవల పట్టుకొన్నారు.

ఈ నేరం విషయం ఆయన జిల్లా కలెక్టర్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్‌కు విచేదించినట్లు తెలియవచ్చింది.

కలికివాయి బిట్రగుంటలో గ్రంథాలయం దోపిడి

కందుకూరు తాలూకా కలికివాయి బిట్రగుంటలోని శ్రీ రామ గ్రంథాలయం ద్వారబంధం విరుగగొట్టి గ్రంథాలయంలోని పుస్తకాలు, సుమారు 1 600 పుస్తకాలు ఇటీవల దొంగిలించారు. ప్రజలు సింగరాయకొండ పోలీసులకు రిపోర్టు ఇచ్చారు.

కోరుకొండ ప్రాంతం గ్రామాలలో దొంగతనాలు

కోరుకొండ ఏప్రిల్ 9— కోరుకొండ పంచాయతీకి చెందిన గుమ్మళ్ళదొడ్డి, నర్సాపురం, కోరుకొండ మొదలైన గ్రామాలలో గత వారంరోజులుగా దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నవి. ప్రజలు రాత్రులు భయభ్రాంతులై ఇండ్లు విడువక మేలుకువలేవుంటున్నప్పటికి దొంగతనాలు జరుగుతున్నవి.

ప్రభుత్వంవారు అదనపు పోలీసునిబ్బందిని ఇక్కడ నియమించి గ్రామస్థులకు తగు రక్షణ కల్పించవలసిందిగా డాక్టర్ పెద్దింటి సీతారామ శర్మగారు విజ్ఞప్తి చేశారు.

జనగాంలో ధాన్యం అక్రమనిల్వ స్వాధీనం

కమీషన్ ఏజెంటు పరారీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9— జనగాంలో తెలంగాణా ప్రత్యేక సిబ్బందివారు గురువారం నిర్వహించిన దాడిలో 12 వేల రూపాయల విలువకలిగిన 399 క్వింటాల్స్ ధాన్యం లభించింది. దీనిని ప్రకటించకుండా యజమాని దాచిఉంచారు. ఈ దాడిని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. రాఘవరెడ్డి నిర్వహించారు.

చేరిన సమాచారాన్నుబట్టి ఈ బృందం వాడు జనగామలోని కమీషన్ ఏజెంట్ శ్రీ వీరయ్య గోదామును వెదికారు. దాడి విషయము తెలిసుకొని ఏజంట్ పారిపోయాడు

వీరు ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. మేజిస్ట్రేట్ జ్యూడిషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు.

ప్రసిద్ధ అమెరికన్ న్యాయవాది శ్రీ మిట్‌బెర్ ఏప్రిల్ 8 వ తేదీన మద్రాస్ అధ్యక్షతన సంఘం అధ్యర్యాన జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ, అమెరికా ప్రజాజీవనానికి న్యాయవాదివర్గం ఒకముఖ్యాంగమని, ప్రభుత్వంలో ప్రజా వ్యవహారాలలో వారి బాధ్యతలు నానాటికి పెరుగుతున్నవని చెప్పారు.

కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డ్ వ్యవహారం

తమ ఎన్నిక సక్రమమయినదేనని అధ్యక్షుడు శ్రీ లోకేశ్వరరావు ప్రకటన

ఇందుపల్లి, ఏప్రిల్ 9— ఇటీవల కృష్ణా జిల్లా టీచర్స్ గిల్డ్ ఎన్నికలు జరిగిన తరువాత నెలకొన్న ప్రశాంత వాతావరణాన్ని కల్లోల పరచడానికి గిల్డ్ మాజీ కార్యదర్శి శ్రీ జి. దక్షిణామూర్తి కొత్త జారీ చేసిన ప్రకటన కారణ కలిగిస్తున్నదని గిల్డ్ అధ్యక్షుడు శ్రీ కె. లోకేశ్వరరావు జారీ చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను గిల్డ్ కార్యదర్శి కాని వ్యక్తి అలాంటి వక్రమలయిన ప్రకటనలను పత్రికలకు ఇవ్వడంవల్ల జరిగేదేమి లేదని ఆయన అన్నారు.

ఎన్నికలు పూర్తిఅయినాయని, రిటర్నింగ్ అధికారి శ్రీ ఎ. పూర్ణచంద్రరావు తన నను అధ్యక్షుడుగా ఎన్నికచేసినట్లు ప్రకటించారని శ్రీ లోకేశ్వరరావు తెలియజేస్తున్నారు. ఎన్నిక ఫలితాలను ప్రకటించిన తరువాత దాదిత్రోసివేయడం ఆయనకు సంబంధించినది కాదని. గిల్డ్ పదవులలో లేని వ్యక్తులు చేసిన బాధ్యతారహితములయిన ప్రకటనలద్వారా మోసపోవద్దని సోదర ఉపాధ్యాయులకు ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

ఒక పర్యాయం ఎన్నికల ఫలితాన్ని ప్రకటించిన తరువాత ఎన్నికను తన యిష్టప్రకారం త్రోసివుచ్చడానికిగాను, ఈ విషయంలో న్యాయస్థానంగా వ్యవహరించడానికి గాని రిటర్నింగ్ ఆఫీసరుకు అధికారం లేదన్నారు.

హైదరాబాద్‌లో 13 వ తేదీన యువక రైతుల సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 9—వివిధ జిల్లాలకు చెందిన యువక రైతులు ఈ నెల 13 వ తేదీన స్థానిక గాంధిభవన్‌లో సమావేశమవుతారు. ప్రతి జిల్లాలో యువక రైతుల సంఘాన్ని ఏర్పరిచే విషయాన్ని వీరు పరిశీలిస్తారు. కార్పొరేషన్ జరిపే విషయాన్ని గురించి చర్చిస్తారు. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తమ్మారెడ్డి, తదితరులు ఈ సమావేశంలో పాల్గొనవచ్చునని తెలిపారు.

రేపల్లె హైస్కూల్‌లో అగ్నిప్రమాదం

ఆరు పాకలు దగ్ధమైనట్లు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, ఏప్రిల్ 9— స్థానిక మునిసిపల్ హైస్కూల్ తాలూకు ఆరు పూరి పాకలు మొన్న మధ్యాహ్నం అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. పాకలలోని కుర్చీలు, బల్లలు వాహనరకు అగ్నికి ఆహుతిఅయ్యాయి. 15 వేల రూపాయలవరకు నష్టం వుండవచ్చునని అందనా వేశారు.

పెదపాడు

ఏలూరు, ఏప్రిల్ 9— ఏలూరుకు అరు మైళ్ళలో గల పెదపాడు గ్రామంలో మొన్న అగ్నిప్రమాదం సంభవించింది. రెండు గడ్డివాములు దగ్ధమయాయి. నష్టం సుమారు మూడువేల రూపాయలు వుంటుందని అందనా వేస్తున్నారు. ఏలూరు ఫైర్ ఆఫీసర్ శ్రీ కె. రామారావు నాయకత్వాన వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చారు.

ఆదోని

ఆదోని, ఏప్రిల్ 9 — ఇటీవల ఇక్కడ శ్రీ భూమిరెడ్డి చెన్నబసవప్పకు చెందిన నూనె మిల్లు పూర్తిగా కాలిపోయింది. సుమారు రెండు లక్షల రూపాయల నష్టం సంభవించి వుండవచ్చునని అనుకొంటున్నారు. విద్యుద్దారం కారణంగా ఈ ప్రమాదం సంభవించిన దని భావిస్తున్నారు.

చిమ్మిపుడి

చిమ్మిపుడి, ఏప్రిల్ 9—జమ్మం తాలూకా చిమ్మిపుడి గ్రామంలో ఇటీవల హరిజన వాడలో అగ్నిప్రమాదం సంభవించి 28 గృహాలు కాలిపోయినవి.

భీమవరం, ఏప్రిల్ 9— స్థానిక శ్రీ త్యాగరాజ భవనంలో 11 వ తేదీ సాయంత్రం జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ కె. రామకేశ్వరరావు "సరసమాంబా పవిత్ర గ్రంథమాల"కు ప్రారంభోత్సవంచేసి, తాడిమళ్ళ జగన్నాథస్వామి "కలో పవిషత్తు" గ్రంథం ఆవిష్కరణ చేస్తారు. సెలక్టర్ శ్రీ పి. ఎల్. శివరాం అధ్యక్షత వహిస్తారు.

సాటిలేనిది

విక్టర్-మార్షల్స్ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్
83, మింట్ రోడ్, బొంబాయి-1
PANORAMA-652 TCL

ఏజెంటు కావలెను

ఈ దిగువ చోట మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంటు కావలెను.

ముమ్మిడివరం—తూర్పుగోదావరి జిల్లా
సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి."



ఏటా నూరు కోట్ల సిగరెట్ ప్యాకెట్లు—అంతకు పది రెట్ల ఆనందం...

ప్రతి నెలా కొంటై కోట్ల చార్‌మినార్ సిగరెట్లు కాల్చుచున్నారు—అమ్మిన ప్రతి నాలుగు సిగరెట్లలోనూ ఒక చార్‌మినార్ వుంటూవుంది. ఇండియాలో బహుజనాదరణ పొందిన సిగరెట్ చార్‌మినారే! ఇతర సిగరెట్లలో లేని విశేషం చార్‌మినార్‌లో యేముందంటే—ప్రత్యేకమైన పదార్థముల నుండి, ప్రత్యేకమైన పద్ధతుల వలన కల్గిన అధికమైన సువాసన, అసమానమైన రుచిన్నీ—వజీరు సుల్తాను టుబాకో కంపెనీలో తయారవుచున్నది.

చార్‌మినార్ కోసం ప్రత్యేకంగా పండించిన మేలురకమైన పొగాకును నిపుణులు యెంచుకొనెదరు. ముమ్మారు శుద్ధి చేయుదురు. అతినైపుణ్యముతో మిశ్రమం చేసెదరు. తరువాత మళ్లీ చార్‌మినార్‌కి ప్రత్యేకమైన యింకొక పదపోత. అగ్నేయాసియాలో చాలా పెద్దదైన సిగరెట్ ఫేక్టరీలో ఆటోమేటిక్ యంత్రాలు ఆ పొగాకును తీసుకొని లక్షల కొలది సిగరెట్లను తయారు జేయును.

మారు కోట్ల ప్యాకెట్లు—వీటి వలన మనకు లభించేదేమిటి? మంచి సిగరెట్లు త్రాగేమన్న ఆనందమే!

చార్‌మినార్‌తో సమానమైన సిగరెట్ వేరొకటి లేదు—ఇండియాలో గొప్ప సిగరెట్ చార్‌మినార్.

ది వజీరు సుల్తాను టుబాకో కంపెనీ లిమిటెడ్

భారతదేశమందు ఘనత వహించిన సిగరెట్ నిర్మాతలు!

CAN/VS-1

"కచ్-సింధు సరిహద్దులో యథాస్థితి నెలకొల్పాలి"

అక్రమంగా అక్కడ స్థాపించిన గస్తీ కేంద్రాలు తొలగించాలని కరాచీకి ఢిల్లీ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8—

కచ్-సింధు సరిహద్దులో భారత భూభాగంలో నెలకొల్పిన రెండు గస్తీకేంద్రాలను వెంటనే తొలగించాలని, ఆ ప్రాంతంలో యథాస్థితిని పునరుద్ధరించాలని భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు సూచించింది.

ఈ సరిహద్దుపొడవునా పాకిస్తాన్ పెద్ద ఎత్తున సాయుధ దళాలను కేంద్రీకరించడం వల్ల తీవ్ర విరసత తెలియుతూ నే డిక్కడి పాకిస్తాన్ హైకమిషనర్‌కు లేఖ అందజేయబడింది.

వల్లభపాకిస్తాన్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, రాజకోట రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ల సమావేశానికి వెంటనే అంగీకరించాలనికూడా ఇండియా తిరిగి పాకిస్తాన్‌ను కోరింది.

ఈ సమస్యా పరిష్కారానికి పాకిస్తాన్‌కు సమ్మతమైన స్థాయిలో త్వరలో ఉభయదేశాల ప్రతినిధుల సమావేశం జరగాలని మార్చి 11వతేదీన భారత విదేశాంగ మంత్రి చేసిన ప్రతిపాదనకు పాకిస్తాన్ సమాధానమీయక పోవడాన్ని గురించి యీ లేఖ ప్రస్తావించింది.

ఇది యిలా వుండగా ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషనర్ అర్షద్ హుస్సేన్ నేడు విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. దూసుకతను కలుసుకున్నారు.

వారు కచ్ - సింధు సరిహద్దు పరిస్థితిపై చర్చించినట్లు తెలుస్తున్నది.

గోవిందపూర్ ప్రాంతంలో తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాల ప్రవేశం

షిల్లాంగ్, ఏప్రిల్ 8— తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాలవారు నిన్న అస్సాం, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో కరీంగంజ్ పట్టణం సమీపంలోని గోవిందపూర్ ప్రాంతంలో ప్రవేశించినట్లు అధికార వర్గాలవారు నే డిక్కడ చెప్పారు.

వీరు వచ్చేటి సరిహద్దును దాటి భారత భూభాగంలో ప్రవేశించారని, అతర్వాత యాత్రికపాలాన్ ధరించారని ఈ వార్తలు తెలియవస్తున్నవి.

ఈ రంగంలో పాకిస్తానీయుల గత సోమవారంనాడు ప్రారంభించిన కాల్పులు నిన్న రాత్రి వరకు సాగుతూనే వున్నవి.

గోవిందపూర్ గ్రామంలో ముస్లింల సంఖ్య ఎక్కువ, అక్కడ పాకిస్తానీయుల కాల్పుల వలనంగా కొందరు హిందువులకు గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది.

డాకాకు పశ్చిమ బెంగాల్ ప్రధాన కార్యదర్శి పయనం

కలకత్తా, ఏప్రిల్ 8— రేపు రామన్న ప్రధాన కార్యదర్శుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం పశ్చిమ బెంగాల్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. గుప్తా నాయకత్వాన నలుగురు సభ్యులగల ఒక బృందం ప్రతినిధివర్గం నేడు ఇయలుదేరి డాకా వెళ్ళింది.

ఈ బృందంలో మిగిలిన సభ్యుల పేరు: శ్రీయుతులు ఆర్. ఎన్. సేన్ గుప్తా (పశ్చిమ బెంగాల్ హోం శాఖ డిప్యూటీ కార్యదర్శి) ఆర్. బెనర్జీ (సరిహద్దు సమస్యలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారు) రంజిత్ గుప్తా (పశ్చిమ బెంగాల్ సరిహద్దు దళాల పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్).

విల్సన్ ప్రభుత్వంపై అభినందన తీర్మానం

ప్రతిపాదనకు కన్సర్వేటివ్ పార్టీ నిర్ణయం

లండన్, ఏప్రిల్ 8— టి. ఎస్. ఆర్-2 సూపర్ సానిక్ బాంబర్ విమానాల నిర్మాణ పథకాన్ని రద్దుచేసినందుకు హెరాల్డ్ విల్సన్ ప్రభుత్వంపై అభినందన తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కన్సర్వేటివ్ పార్టీ నిర్ణయించినట్లు నిన్న రాత్రి ప్రకటించారు.

ఈ అవిశ్వాస తీర్మానాన్ని కామన్స్ సభలో మంగళవారం చర్చకు తీసుకొనవచ్చు.

వియత్‌కాంగ్‌లపై భారీఎత్తున అమెరికా విమానాల దాడులు

సైగాన్, ఏప్రిల్ 8—ఇక్కడకు 275 మైళ్ళదూరంలో వున్న కాంటమ్ రాష్ట్రంలోని కమ్యూనిస్టు వియత్‌కాంగ్ గెరిల్లాదళాల స్థావరాలపై అమెరికాకుచెందిన 60 జెట్ యుద్ధ విమానాలు నేడు భారీఎత్తున దాడులు జరిపాయి

వియత్‌కాంగ్‌ల స్థావరాలలోకల్లా పెద్దదైన స్థావరంపై ఈ విమానాలు రోజంతా బాంబులు వేస్తూనే వున్నాయి.

ఈదాడులలో సూపర్‌సేబర్, కాన్‌బెరా జెట్ బాంబర్లుకూడా పాల్గొన్నాయి.

తూర్పు పాక్ నుంచి తిరిగి వచ్చిన నాగవిద్రోహులు

300 మంది నాగభూమిలో ప్రవేశించినట్లు వార్త

షిల్లాంగ్, ఏప్రిల్ 8 — తూర్పుపాకిస్తాన్‌లో శిక్షణ పొంది సాయుధులై తిరిగి వచ్చిన 1500 మంది నాగ విద్రోహులలోనుండి 300 మంది నాగభూమిలోకి ప్రవేశించినట్లు ఇక్కడ వార్తలు ప్రచారంలో వున్నాయి

ఈ వార్తలను అధికారులు ధ్రువీకరించనూలేదు. నిరాకరించనూలేదు.

కొలంబోలో మూడు కమ్యూనిస్టు దేశాల దౌత్య సిబ్బంది

తగ్గించవలసిందిగా సింహళం ఆదేశం

కొలంబో, ఏప్రిల్ 9— దౌత్య కార్యాలయాలలో సిబ్బందిని తగ్గించుకొనవలసిందిగా మూడు కమ్యూనిస్టుదేశాలకు— తూర్పుజర్మనీ, ఉత్తర వియత్నామ్, ఉత్తర కొరియా, సింహళం కోరినట్లు అధికారవర్గాలవారు చెప్పారు.

ఈ దేశాల దౌత్య కార్యాలయంలో అనవసరంగా ఎక్కువ సిబ్బంది వున్నట్లు సింహళం నిదేశాంగ శాఖ అభిప్రాయపడింది. అవసరమని భావించినప్పుడు సత్యంలను తగ్గించుకొనవలసిందిగా మిగిలిన దౌత్య కార్యాలయాలను కూడా కోవచ్చునని ఆ వర్గాలవారు తెలియజేశారు.

ప్రస్తుతం తూర్పు జర్మనీ దౌత్య కార్యాలయంలో సిబ్బంది 14 మంది వున్నారు. ప్రస్తుతం వారి సంఖ్యకు ఒక కాన్సుల్ జనరల్, ఒక అసిస్టెంట్, కార్యాలయ సిబ్బందిలో ఇద్దరిని తగ్గించారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను హిందీలో నిర్వహించే పద్ధతిని ప్రవేశపెట్టడంలో రాజస్థాన్ మార్గ దర్శకత్వం వహించాలనడం తన అభిమతం కాదని ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా ఏప్రిల్ 8వ తేదీన విధానసభలో చెప్పారు.

"జాన్సన్ ప్రతిపాదన నిర్మాణాత్మకమైనది"

ఉథాంట్ ప్రశంస

బక్యరాజ్య సమితి, ఏప్రిల్ 8— వియత్నామ్ సమస్యా పరిష్కారానికి బేషరతు చర్చలు జరపడానికి తాను సిద్ధమని తెలుపుతూ అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రతిపాదన నిర్మాణాత్మకమైనది, రాజనీతిజ్ఞతకు చిహ్నమైనది, ప్రయోజనకరమైనది అని సమితి కార్యదర్శి ఉథాంట్ శ్రీ లిండన్ జాన్సన్‌కు తెలియజేశారు.

అగ్నేయాసియా అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన శ్రీ జాన్సన్ ప్రతిపాదనను నిర్దిష్టమైనది, దూరదృష్టితో చేసినట్టిది, ఉదారమైనది అని ఉథాంట్ వర్ణించారు.

వియత్నాం సంక్షోభం శాంతియుత పరిష్కారానికి తాను తన కృషిని కొనసాగిస్తునే వుంటానని ఉథాంట్ అమెరికా ప్రెసిడెంట్‌కు హామీ ఇచ్చారు.

ఢిల్లీ వైఖరి

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 8— శ్రీ జాన్సన్ ప్రకటనగురించి ఢిల్లీ సమీపమందున్నది అధికారికంగా తెలియకపోయినప్పటికి, "జాన్సన్ ప్రతిపాదన మంచిది"అని ఇక్కడి అధికార వర్గాలవారు అంటున్నారు.

అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ ప్రసంగం పూర్తి పాఠాన్ని పరిశీలించేంతవరకు ఆయన ప్రకటనపై భారతప్రభుత్వం ఎట్టివ్యాఖ్య చేయనలిషింపడంలేదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు అన్నారు.

ముందు షరతులు విధింపకుండా చర్చలు జరపడానికి తన సంసిద్ధతను శ్రీ జాన్సన్ ప్రకటించినప్పటికి, ఉత్తర వియత్నామ్‌లో అమెరికా విమానదాడులు ఇక జరగవు అన్న మాటను ఆయన ప్రసంగంలో ఎక్కడా కాన రావడంలేదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

షరతులు లేకుండా సంప్రతింపులు ప్రారంభించి, అలీనదేశాల విజ్ఞప్తి ప్రకారమే బాంబుల ప్రకటన అని అర్థం చెప్పుకోవచ్చునని, సంఘర్షణలను నిలిపివేయకుండా చర్చలవలన ఏదైనా అభివృద్ధిని సాధించవచ్చునమకోవడం సందేహాస్పదమని వారు అంటున్నారు.

అలీన దేశాల విజ్ఞప్తి విదేశీ జోక్యాన్ని గర్హించినప్పటికి పైనికచర్యలను నిలిపివేయాలన్న పృష్ఠమైన ప్రతిపాదనను చేయలేదు.

వియత్నాంపై అంతర్జాతీయ అభ్యాయిషీ సంఘం అధ్యక్షురాలుగా రెచ్చగొట్టే చర్యలను విరమించాలన్న వైఖరిని ఇండియా గతంలో వహిస్తూనేవుంది.

దాడులను అమెరికా నిలిపివేస్తే, సమస్యల సంఖ్యను వియత్‌కాంగ్ గెరిల్లాల దళాలు తగ్గిస్తే ఒక పరిష్కారమార్గం కనుగొనడం సాధ్యపడగలదని కెనడా ప్రధాని శ్రీ లెస్టర్ పియర్సన్ అన్నారు. అంతర్జాతీయ అభ్యాయిషీ సంఘంలో కెనడా సభ్యురాలు.

అలీన దేశాల విజ్ఞప్తికి తన తిరస్కృతికి దక్షిణవియత్నాం తెలియజేసిన తర్వాత చేపట్టగా చర్చలు జరపడానికి అమెరికా తన సంసిద్ధతను ప్రకటించడం ఇక్కడ ఆశ్చర్యాన్ని కలిగించింది. అలీన దేశాల విజ్ఞప్తి ప్రాతిపదికగా సంప్రతింపులు జరపడం అంటే వియట్‌కాంగ్‌లతో లొంగిపోవడమేనని దక్షిణ వియత్నాం ఇటీవల ప్రకటించి వున్నది.

వియత్నాంలో యుద్ధం కొనసాగింపును నివారించడానికి అలీన దేశాలు చేస్తున్నప్రయత్నానికి అమెరికా వైఖరిలో మార్పురావడం మీరకపలవంతమైనదని ఇక్కడి అధికార వర్గాలవారు సంతృప్తి ప్రకటించారు.

వియత్నాం సంక్షోభంపై అభిప్రాయాలు తెలియజేయమని ఇండియాను కోరు బ్రిటన్ ఒక లేఖ వ్రాసింది. యుద్ధంతో సంక్షోభితమై పోయిన వియత్నాంలో శాంతి నెలకొల్పడమేలా అన్న అంశంపై అభిప్రాయాలు తెలియజేయ వలసిందిగా 11 దేశాలను బ్రిటన్ కోరింది.

వివిధ దేశాల వైఖరులు

లండన్, ఏప్రిల్ 8—వియత్నాం సంక్షోభం సమయింపుకు బేషరతు చర్చలు జరపడానికి అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ సంసిద్ధత ప్రకటించడం వల్ల మొత్తం మీద ప్రపంచ రాజ్యాలు హర్షామోదాలను ప్రకటించాయని చెప్పవచ్చు.

ఆ యా దేశాల వైఖరులు సంక్షిప్తంగా ఇలా వున్నాయి: రష్యా, ఇంకా ఏటూ మొగ్గలేదు. బ్రిటన్ : హర్షించింది. జపాన్: హార్దిక స్వాగతం చెప్పింది. కెనడా: ఆర్థిక సహాయం ప్రతిపాదనను బలపరచింది. హానోయ్: ఇంతవరకు మౌనం వహించింది న్యూజిలాండ్: అమెరికా పక్షాన్ని జాన్సన్ ప్రతిపాదిస్తున్నారు అని భావిస్తున్నది.



జపాన్ ఎరువుల పరిశ్రమ నిపుణులు ఇటీవల హైదరాబాద్ వచ్చినప్పుడు జపాన్ యూరియా సెంటర్ ప్రాంతీయ ప్రచార శాఖాధికారి శ్రీ నాగులపల్లి భాస్కరరావుతో కలసి గవర్నర్ శ్రీ పట్టంథానుపిళ్ళను కలుసుకున్నప్పటి చిత్రం

"ప్రభుత్వంతో ప్రజలు పూర్తిగా సహకరించాలి"

లేకపోతే వివిధ సమస్యల పరిష్కారం సాధ్యం కాదని ఏలూరులో శ్రీ తిమ్మారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఏలూరు, ఏప్రిల్ 8—

అధికారంలో వున్నది మన ప్రభుత్వమేకనక ప్రజల కష్టాలు ఒక్కరోజులో తీరిపోగలవని భావించడం పొరపాటని, ప్రజలు పూర్తిగా సహకరిస్తేనే అభివృద్ధిని సాధించడానికి వీలుపడగలదని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి నే డిక్కడ వివరించారు.

గత మూడు రోజులుగా యిక్కడ జరుగుతున్న రాజకీయ పాఠశాల ముగింపు సందర్భంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజు అధ్యక్షతన నేడు స్నాతకోత్సవం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి స్నాతకోపన్యాసమిస్తూ కాంగ్రెసు సంస్థను గురించి, సంస్థను నడిపే వారిని గురించి, పరిపాలనను గురించి, పరిపాలనను నడిపే వారిని గురించి నేటి యువతను పరిశీలన చేస్తున్నారా? వారి అవేదనను నాయకులు గమనిస్తున్నారా? అని తనలోతాను అప్పుడప్పుడు భావపడుతూ వుంటానన్నారు.

మనం యింతవరకు ఏమిచేశామో, ఏమి సాధించామో, ఇంకా ఏమి సాధించాలో పరిశీలించి ముందుకు సాగిపోయే కార్యక్రమాన్ని నిర్ణయించుకొనవలసి వున్నదన్నారు.

సరిహద్దులలో చైనా, పాకిస్తాన్‌ల మనకు ప్రమాదం తెచ్చిపెట్టినవని, దేశంలోపలకూడా విద్రోహ శక్తులు చెలరేగుతున్నవని, యీ కారణంగా యిపుడు దేశంలోని అంతరంగిక విషయాల కంటే దేశరక్షణ సమస్యనకు ఆందోళన కలిగిస్తున్నదని ఆయన అన్నారు.

ఇంతవరకు మనం కొంత సాధించినా యింకా సాధించవలసినది చాలా వున్నదన్నారు.

యువకులను ఉద్దేశించి శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ, తాము సామాన్య కుటుంబాలలో పుట్టి, చాలని చదువులతోవున్నా రాజకీయ నాయకులుగాను, మంత్రులుగాను కాగలిగామంటే యిప్పటి యువకులు మరింతగా ముందుకు రావడానికి అవకాశాలున్నవన్నారు.

అయితే పదవి లభించగానే సరిపోదని, అందుకుతగిన అర్హత మనకు వున్నదో లేదో చూసుకొనాలని చెప్పారు.

1947 నుంచి ఇంతవరకు మనం కొత్త శక్తిని పుట్టించుకొనలేక పోయామని, యిప్పుడు ఆ శక్తిని ప్రారంభిస్తున్నామని తిమ్మారెడ్డి అన్నారు.

గాంధీజీ సిద్ధాంతాల ప్రచారం పరిపాలనకై ఏలూరులో ఒక విద్యాలయం ప్రారంభించే ఆలోచన వున్నట్లు ఆయన తెలిపారు.

ఈ రాజకీయ పాఠశాల తరగతులకు హాజరైన విద్యార్థుల, ఇతర కాంగ్రెసు వాదుల పూర్తి చిరునామాలు, వారి సంక్షిప్త జీవిత చరిత్రలు సేకరించి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు పంపాలని తిమ్మారెడ్డి సూచిస్తూ, నేడు పోగా మిగిలిన దేశభక్తుల యత్నమన్ జిల్లా కాంగ్రెసు కార్యాలయాలలో లేవని విమర్శించారు.

జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కమ్ముల సుబ్బయ్య వందనాలతో సభ ముగిసింది.

రామేశ్వరం ఉప్పెన బాధితులకు సహకరించే నిమిత్తం డబ్బులు వసూలైనవి ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థవారు తమ సుదాను శాఖకు పంపినట్టు న్యూఢిల్లీ వార్త.

నాగార్జున సాగర్‌కు కేంద్రం సహాయం

నూటికి నూరు శాతం అని శ్రీ కె. ఎల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9— ఎగువ కృష్ణా ప్రాజెక్టును కేంద్ర పథకంగా వ్యవహరించాలనే మైసూరు ప్రభుత్వం కోరిక పరిశీలనలో కలదని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న లోక సభలో శ్రీ పి. ఆర్. చక్రవర్తికి చెప్పారు.

రాష్ట్రీ పరిమితులకు లోబడి నాగార్జున సాగర్, రాజస్థాన్ కాలువలకు నూటికి నూరు శాతం సహాయం కేంద్రం చేసినదని డాక్టర్ రావు పశ్నకర్తకు వ్రాతపూర్వకంగా సమాధానం చెప్పారు. ఎగువ కృష్ణా ప్రాజెక్టు ఋణ సహాయ విషయం అందివచ్చినపుడు తగిన విధంగా పరిశీలిస్తామన్నారు.

అబ్దుల్లా హజ్ యాత్రకు విదేశీమారక ద్రవ్యం

వెయ్యి రూపాయలు మంజూరుచేసినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9—హజ్ యాత్రార్థం ఒక వెయ్యి రూపాయలకు సమానమయిన విదేశీ మారక ద్రవ్యాన్ని చెక్ అబ్దుల్లాకు ఇచ్చామని ఆర్థిక మంత్రిత్వ శాఖలో స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న లోకసభలో శ్రీ రామ్‌కుమార్ నిహాల్‌కు వ్రాతపూర్వకమయిన సమాధానంలో తెలియజేశారు.

వ్యక్తిగతంగా హజ్‌యాత్ర చేసేవారికి ఈ ప్రాతిపదిక పైననే, విదేశీ మారకద్రవ్యం మంజూరుచేయడం జరుగుతుందన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రత్యేకాధికారి నియామకం

వాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9— ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఒక కమిషనర్‌ను నియమించాలన్న ప్రతిపాదన అమలు జరగాయిదా వేసినట్టు తెలుస్తున్నది.

దీనికిబదులు ప్రతి మంత్రిత్వశాఖలోను సీనియర్ అధికారులను నియమిస్తే సరిపోతుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారట.

విస్సాకోడేరు సమితి అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, ఏప్రిల్ 9—విస్సాకోడేరు పంచాయతీసమితి సభ్యులు 46 మందిలోను 38మంది సమితి అధ్యక్షుడు శ్రీ భూపతిరాజు విజయకుమార్‌పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు నోటీసుఇచ్చినందున, తీర్మానంపై 28వతేదీ ఉదయం 10.30 గంటలకు చర్చ జరగాలని సబ్‌కలెక్టర్ శ్రీ టి. కె. యుగంధర్ నిర్ణయించారు. ఈ విషయాన్ని సభ్యులందరకు తెలియజేశారు.

ముఖ్యమంత్రి ఎన్నిక వివాదం:

ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణ విధానం

ట్రిబ్యునల్ ఎదుట బ్రహ్మానందరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 9—

ఏకసభ్య ఎన్నికల ట్రిబ్యునల్ ఎదుట ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ లింగయ్య చౌదరి నేడు మూడవ రోజు కూడా క్రాసుపరీక్ష చేశారు.

ప్రభుత్వ నిర్వహణ వ్యవహారాలకు సంబంధించి భారత రాజ్యాంగం 166 వ అధికరణం కింద జారీ అయిన నిబంధనలను గురించి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి క్రాసుపరీక్షలో వివరించారు.

రాష్ట్ర అసెంబ్లీకి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎన్నికల చెల్లనేరదంటూ శ్రీ సుబ్బారావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏకసభ్య ఎన్నికల ట్రిబ్యునల్ విచారణ జరుపుతున్నది.

నిబంధన 28 (ఎ) (బి) ల గురించి పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ లింగయ్య చౌదరి ప్రస్తావించగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా చెప్పారు :

"ఇవి ప్రభుత్వ నిర్వహణ వ్యవహారాలకు సంబంధించినట్టివి. నిబంధన 28 (ఎ) కింద ఏ మంత్రి అయినా ఏ "హైకా" పైనా పరిశీలన నిమిత్తం కోరవచ్చు. కాని, తత్సంబంధ శాఖ మంత్రి మాత్రమే ఉత్తర్వులు జారీ చేస్తారు. తత్సంబంధ శాఖ మంత్రి ఏ ఇతర శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలతో విభేదించడం జరిగితే పైకోర్టు తెప్పించుకోవచ్చును. తత్సంబంధ శాఖ మంత్రి నిర్ధారణానుసారం ఉత్తర్వులు జారీ చేయబడతాయి. పైకోర్టు కోరిన మంత్రికి తత్సంబంధ మంత్రి నిర్ధారణను తెలుపవచ్చు. అనంతరం తదనుగుణంగా ఉత్తర్వులను జారీ చేయడం జరుగుతుంది.

"28 (బి) నిబంధనకింద ఒక అంశంలో ఒకరులేక ఇద్దరు మంత్రులకు సంబంధం వున్నట్టయితే అంటే ఒక శాఖ ఇద్దరు కామరేడ్కువకాని మంత్రులు ఆధీనంలో వుంటే ఈ సూత్రాలను పాటించడం సర్వసాధారణంగా జరిగేదని."

వ్యయం గురించిన ప్రశ్నలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా సమాధానం చెప్పారు :

"రాష్ట్రప్రభుత్వం బడ్జెట్టును తయారు చేస్తుంది. బడ్జెట్టు అంచనాలంటాయి. పీఠం రాష్ట్రీ శాసనసభ ఆమోదిస్తుంది. అనంతరం అది రాష్ట్రీ కన్సాలిడేటెడ్ నిధిలో భాగం అయిపోతాయి. అప్రోప్రియేషన్ చట్టాన్ని రాష్ట్రీ అసెంబ్లీ, శాసన మండలి చేస్తాయి తమకు కేటాయించిన నిధులను వెచ్చించే పనంతా ప్రభుత్వ శాఖలది, ఆర్థిక శాఖకు కాని, ఆర్థిక మంత్రికి కాని దీనితో సంబంధం లేదు."

1961 డిసెంబర్ 22 వ తేదీ గల నిర్ణయం మీద పెట్టగా ముఖ్యమంత్రి ఇలా అన్నారు : "నిధులను ఎలా వెచ్చించాలి అన్న అంశాన్ని గురించిన విధానాన్ని ఇది నొక్కిచెప్తున్నది. ప్రతి శాఖ ఆర్థిక సలహాదారు తత్సంబంధశాఖ అధీనంలోను, ఆర్థికశాఖ ఆధీనంలోను వుంటాడు. ఆర్థిక, సలహాదారు అజమాయిషీతో ప్రతి శాఖ వ్యయంచేయాలి.

గురువారంనాటి విచారణ వివరాలు

గురువారం క్రాసు పరీక్షలో ముఖ్యమంత్రి యింకా యిలాఅన్నారు.

"1955 మేలోనో, జూన్‌లోనో జరిగిన కాంగ్రెసు పార్టీ నాయకుని ఎన్నికకు ముందు ఎ. పి. సి. సి. కి ఎన్నికలు జరిగాయి. 22 ఓట్ల మెజారిటీతో శ్రీ సత్యనారాయణరాజు ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని నియమించే అధికారం శ్రీ సత్యనారాయణరాజుకు ఇచ్చారు. ఎ. పి. సి. సి. ప్రధాన కార్యదర్శిగా నన్ను శ్రీ రాజు నియమించారు. శ్రీ సంజీవయ్య శ్రీ పి. రంగారెడ్డి ప్రభృతులు నన్ను బలపరచారు.

"శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను విడిచి పెట్టి వెళ్ళేంతవరకు బలమైన కృషి కొనసాగింది. తర్వాత నాయకునిగా శ్రీ సంజీవరెడ్డిని ఎన్నుకోవాలని ప్రచారం జరిగింది. 1960 చివర్తో "యూనిటీ ఫ్రంట్" అని గ్రూపు ఏర్పడింది. నాయకుని ఎన్నిక 1960 జనవరిలో జరిగింది. అప్పుడు కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ నాయకుడుగా శ్రీ సంజీవయ్య ఎన్నికయ్యాడు.

"మంత్రివర్గంనుంచి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి నిష్క్రమించిన తర్వాత యూనిటీఫ్రంట్ ఏర్పడింది."

"ఈ గ్రూపులో శ్రీ సుబ్బారెడ్డి, నేనుకూడా వుండేవారము. రెండు గ్రూపుల పరస్పర ఆరోపణలు, ప్రత్యారోపణలు కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి చేరాయి.

"బి. డి. ఓ. శ్రీ వరసింహారెడ్డిని నాదెండ్ల కోనే వుంచాలని నేను పట్టుబట్టినట్టు నామీద ఒక్కడుకూడా ఆరోపణ చేయలేదు.

ఎ. పి. సి. సి అధ్యక్షుడుగా ఆచార్య రంగా వున్నప్పుడు శ్రీ బాచిన సుబ్బారావు కాంగ్రెసులో వున్నాడు. 1951 లో కె. ఎల్. పి. కాంగ్రెసులో చేరివప్పుడు ఆయన కాంగ్రెసులో చేరి వుండవచ్చు. ఇండిపెండెంట్‌గా ఎన్నికయిన తర్వాత శ్రీ సుబ్బారావు కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీసభ్యులో కాదోనాకు గుర్తులేదు. కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ బాచిన అప్పారావు పెద్దకుట్టయ్యారు. శ్రీ సుబ్బారావు అప్లికేషన్‌ను తిరస్కరించడం 1962 లో జరిగింది.

"అభ్యర్థుల సెలెక్షన్ విషయంగురించి జరిగిన చర్చలు, వాదోపవాదాలు, తర్జనభర్జనలు ఇద్దరిలో ఎవ్వరినీ ఒకరిని కాంగ్రెసు అభ్యర్థిగా పెట్టకపోయినందుకు శ్రీ అప్పారావు శ్రీ సుబ్బారావులు ఇద్దరూ అంగీకరించలేదు. ఎ.పి.సి.సి. ఎన్నికల సంఘం నియమించిన కమిషనర్ అనంతరం ఈ శాఖలను సెంట్రల్, పార్లమెంటరీ బోర్డుకు నివేదించారు.

"ప్రస్తుతం కేంద్రంలో పరిశ్రమల శాఖ మంత్రిగా వున్న శ్రీ కె. రమురామయ్య 1962 లో గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి లోకసభకు పోటీచేశారు. ఫిరంగిపురం అసెంబ్లీ నియోజకవర్గం ఈ పార్లమెంటుకు నియోజకవర్గంలో భాగంగా వుంది. ఈ ఎన్నికల సమయంలో శ్రీ రమురామయ్యను రాజమండ్రి అనే అవకాశం నాకు కలుగలేదు. శ్రీ రమురామయ్య, శ్రీ సంజీవయ్యగ్నేహంగా వున్నట్టు కనుపించేవారు. శ్రీ రమురామయ్య యూనిటీఫ్రంట్‌లో లేదు.

"శ్రీ సుబ్బారావు, శ్రీ రమురామయ్య స్నేహితులు. శ్రీ రమురామయ్య తరపున శ్రీ సుబ్బారావు ప్రచారం చేశారో లేదో నాకు తెలియదు. శ్రీ రమురామయ్య కాంగ్రెసు అభ్యర్థి. ఈయనను కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీలు బలపరచాయి."

ఈ సమయంలో భోజన విరామ సమయం ఆసన్నమవడంతో క్రాసుపరీక్ష కొద్దిసేపు వాయిదా పడింది.

లంచ్ తర్వాత క్రాసుపరీక్ష

లంచ్ విరామ సమయం తర్వాత జరిగిన క్రాసుపరీక్షలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా చెప్పారు :

"1962 లో గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి ఎన్నికకు సంబంధించి వంత వరకు కాంగ్రెసును అదృష్టం వరించిందనే చెప్పాలి.

ఎడుకొండలు శ్రీ రమురామయ్యను ఏ ఇతర పార్టీ వ్యక్తిరేకించలేదు. ఫిరంగిపురం అసెంబ్లీ నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీ తన అభ్యర్థిని నిలబెట్టలేదు. కమ్యూనిస్టు పార్టీ సభ్యులలో విభేదాలుండడంమూలాన వీరిద్దరం వచ్చిన వారిని వారు బలపరచారు.

"నాకు వ్యక్తిరేకంగా 1962లో కమ్యూనిస్టు పార్టీ తరపున పోటీచేసిన శ్రీ ఇ. రామిరెడ్డి నాకు తెలుసు. కాని ఈ యన 1962 లో కాంగ్రెసు అభ్యర్థిని బలపరచారు."

గృహనిర్మాణంనిమిత్తం కేటాయించిన నిధులకు సంబంధించిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి ఇలా సమాధానం చెప్పారు:

"నేను అర్థికమంత్రిగా వున్నప్పుడు 1958-59లో ఈవిధులను కేటాయించడం జరిగినది. వివిధ సమితులకు నిధులను కేటాయించేదనిని చేసినది తత్సంబంధ శాఖ మంత్రి.

"వ్యయంలో కొన్నిపద్దులు అర్థిక పరిస్థితి యావికి, అర్థికమంత్రికి నివేదించడం జరుగుతుంది. కాని ఈ పద్దుమాత్రం అర్థిక మంత్రికి నివేదించరు.

ప్రతి మంత్రిత్వశాఖ బలపరిచిన పథకాలు విధానానికి పంపించిన పైకోటేషన్ నిబంధనలున్నాయి.

"గ్రామాలలో గృహనిర్మాణపథకం కింద వివిధసమితులకు కేటాయించిన నిధులను గురించి అర్థికశాఖ కార్యదర్శికికాని, అర్థిక మంత్రికికాని నివేదించబడలేదు. 1959 నుంచి 1963 వరకు ఈ విధంగా కేటాయింపులు పొందిన సమితుల పేర్లు నాకు తెలియవు.

"నాదెండ్ల బి. డి. ఓ హోదాపెంపు సంగతి గురించి నన్ను సంప్రదించారో లేదో నాకు గుర్తులేదు. ఈ బి. డి. ఓ. ను బదిలీ చేయాలని కొంతమంది పెట్టిన పిటిషన్, ఈ బి. డి. ఓ. ను నాదెండ్లలోనే వుంచాలని కోరుతూ కొంతమంది పెట్టిన పిటిషన్ పిటిషన్ గురించి నాకు తెలుసు. ఈ బి. డి. ఓ. ను అక్కడే వుంచాలనికోరుతూ సంతకాలు చేసి పంపించిన పిటిషన్ నాకు చేరినట్టు గుర్తువున్నది.

"ఏదేనాఒక వ్యవహారానికి సంబంధించిన పిటిషన్ వచ్చినప్పుడు దానిని వ్యాఖ్యానహితంగాకాని, వ్యాఖ్యారహితంగాకాని తత్సంబంధ శాఖకు పంపించడం జరుగుతుంది.

"పిటిషన్‌పై సంతకాలుచేసిన సంతకాలతో బోర్డు అధ్యక్షులలో ఎవ్వరూ నేను హైదరాబాద్ పర్యటనలో ఉన్నప్పుడు నన్ను కలుసుకోలేదు, సోదరుడు శ్రీ వెంగళరెడ్డిని నేను చాలాసార్లు కలిశాను. బి. డి. ఓ. ను నాదెండ్లలోనే వుంచాలని ఆయ

చల్లచింతలపూడి ఆరోగ్య కేంద్రం

పరిషత్ చైర్మన్‌చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, ఏప్రిల్ 9 — ఏలూరుకు సమీపానగల తల్లచింతలపూడిలో ఇటీవల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పశువుల కేంద్రాలకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ వి. కె. డి.వి. సత్యనారాయణరాజు, శ్రీ గారపాటి చినకనకయ్య ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ నాలుగు పడకమందాలకు, గదులకు తమ స్వంత డబ్బు అయిదు వేల రూపాయలు విరాళ మిచ్చారు. కోదూరు ప్రెసిడెంట్ శ్రీ రుద్రరాజు సూర్యనారాయణరాజు జండా ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో కానన వర్యులు శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు, పెనుపాడు సమితి ప్రెసిడెంట్ శ్రీ వేగుంట దశరథరామయ్య, జిల్లా వెటర్నరీ ఆఫీసర్ శ్రీ కె. దక్షిణామూర్తి, డాక్టర్ వి. నాగభూషణం, జిల్లా పరిషత్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ మల్లికార్జునరావు, తదితర అధికారులు, అనధికారులు పెక్కుమంది ఉపన్యసించారు తొలుత సదస్యులకు చల్లచింతలపూడి ప్రెసిడెంట్ శ్రీ కమ్మా వెంకటరత్నం స్వాగతం పలికారు. వైస్-ప్రెసిడెంట్ శ్రీ కె. సత్యనారాయణరాజు వందన సమర్పణ చేశారు.

ఆయుర్వేద విద్వద్వైద్య గోష్ఠులు

ప్రతినెల జరపడం సముచితమని గుంటూరు సభలో సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 9— గుంటూరు పట్టణ ఆయుర్వేద విద్వద్వైద్య గోష్ఠి తాలూకా ఆయుర్వేద మండలి ఇటీవల ఏర్పాటు చేసింది. సభకు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ఉపాధ్యక్షులు శ్రీ శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ ముక్కొండ లింగమూర్తి అయ్యవారు స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రధానకార్యదర్శి శ్రీ పుల్లాపంతుల గౌరయ్య పంతులు సమావేశం ప్రారంభించారు. వేసవికాలంలో ఆరోగ్య రక్షణగురించి సభాధ్యక్షులు, శ్రీ పిఠాపురం వేతు మాధవరావు సంతోషించారు.

ప్రత్యేక ఆహ్వానంపై హాజరైన ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద పత్రికల సంపాదకులు శ్రీ కవిరాజమోహన్ మాట్లాడుతూ నమ్మియాజ తమ వృత్తి పురోభివృద్ధికి ఇటువంటి సమావేశాలు జరుపుకోవడం అవసరమన్నారు. శ్రీ మోహన్ ఉపన్యాసానంతరం అయన సేవలను ప్రశంసిస్తూ సభలకు మాట్లాడారు. కార్యదర్శి శ్రీ టి. రామయోగి వందన సమర్పణ చేశారు.

హసన్‌పర్తిలో కొట్లాట

ఒకని మృతి, పెక్కురికు గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వరంగల్, ఏప్రిల్ 9 — వరంగల్‌కు సమారు మూడు మైళ్ళ దూరంలో ఉన్న హసన్‌పర్తిగ్రామంలో ఇటీవల ఒకవర్గం ఒక కాల్పనికనటకళాకారుడిపై కొట్టి గాయపరిచారు. ప్రత్యక్షసాక్షి సారాయి రుక్కణము, కూల్‌డ్రింక్ షాపు ధ్వంసం చేసి సమారు నాలుగువేల అస్తి నష్టం చేశారు.

ఆ తర్వాత ఇద్దరు వ్యక్తులు బాగా కొట్టారట ఆ ఇద్దరు వ్యక్తులు బస్సులో వరంగల్ హాస్పిటల్‌కు చేర్చ ప్రయత్నించిన ఒక సమూహంపైనపడి కర్రలతో, గొడ్డళ్ళతో కొట్టి దాడిజరిపారని తెలుస్తున్నది. అందులో ఒకవ్యక్తి మరణించాడు. ఇద్దరు స్పృహతప్పి వున్నారు. తక్కిన వారికి తీవ్ర గాయాలు తగిలినవి. పోలీసు గారి హాస్పటల్‌లో చేర్చబడ్డారు. డి. ఎస్. పి. పర్యవేక్షణలో దర్యాప్తు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

ప్రకృతి చికిత్సాలయం

కోదాడులో ప్రారంభం

కోదాడు ఏప్రిల్ 9— ఇటీవల శ్రీ జి. పానకాలరావు అధ్యక్షతన ఇక్కడ శ్రీ విశేషానంద ప్రకృతి చికిత్సాలయం ప్రారంభోత్సవం జరుపబడినది. ప్రకృతిచికిత్సా ప్రాధాన్యతను గురించి డాక్టర్ పెండ్యాల పుండరీకాక్షరావు ఉపన్యసించారు. శ్రీ గరిదేవల్లి స్వామి ప్రకృతి చికిత్సాలయానికి తాత్కాలిక స్థలం ఇచ్చారు.

ఈ ప్రకృతి చికిత్సాలయ నిర్వహణకు ఈ క్రింది పత్రులతో ఒక సంఘం ఏర్పడింది. గ్రామ సర్పంచ్ శ్రీ అప్పయ్య అధ్యక్షులు శ్రీ పెండ్యాల పుండరీకాక్షరావు కార్యదర్శి శ్రీ తమ్మర వెంకటేశ్వరరావు. శ్రీ గరిదేవల్లి స్వామి, శ్రీ యాదా అప్పయ్య సభ్యులు.

శ్రీ ఎస్. కృష్ణమూర్తి, శ్రీ ఎస్. సి రామచారాధ్యక్షత ప్రకృతి చికిత్స గురించి సభలో మాట్లాడారు. ఆహ్వానితులకు ఫలాలు పానీయం శ్రీ జి. పరంధామయ్య ఏర్పాటు చేశారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషను వారు దేశంలో యాత్రికుల రాకపోకలను ప్రోత్సహించి, విదేశమారక ద్రవ్యాన్ని విశేషంగా అర్జించడానికి సమస్త చర్యలను గైకొంటున్నట్టు బొంబాయి వార్త.

సిద్దిపేట సమితి ఉపాధ్యాయసంఘం

కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సిద్దిపేట, ఏప్రిల్ 9— రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా సిద్దిపేట శాఖ సమితి ఎస్. ఇ. ఓ. శ్రీ విఠల్ అధ్యక్షతన ఈ దిగువ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొనబడింది:

అధ్యక్షులు: శ్రీ ఇ. చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ బి. బాలకృష్ణారెడ్డి, కార్యదర్శి: శ్రీ ఎన్. జగ్గారెడ్డి, సహాయకార్యదర్శి: శ్రీ కె. యెల్లారెడ్డి ఆర్థిక కార్యదర్శి: శ్రీ బి. బాలనర్సయ్య.

సిరిపురం

శ్రీకాకుళం, ఏప్రిల్ 9—శ్రీకాకుళం జిల్లా రాజాం సమితి సిరిపురం కేంద్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమావేశం ఇటీవల జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ మార్పు బాలకృష్ణమ్మ అధ్యక్షతన జరిగింది.

పెక్కులి

శ్రీకాకుళం జిల్లా పెక్కులి సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యకర్తల సమావేశం ఇటీవల పెక్కులిలో జరిగింది. సమితి సంఘం అధ్యక్షులు శ్రీ గుంట నరసింహం నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ మార్పుబాలకృష్ణమ్మ మాట్లాడారు.

బొబ్బిలి

రాజాం, ఏప్రిల్ 9— శ్రీకాకుళంజిల్లా బొబ్బిలివట్టణ ఉపాధ్యాయ మహాసభ ఇటీవల జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం సహాయ కార్యదర్శి శ్రీ ఏ. నాగభూషణరావు అధ్యక్షతన జరిగింది.

మూతన సంవత్సరానికి శ్రీ డి. గుంపస్వామి, శ్రీ పి. వి. గోపాలస్వామి అధ్యక్ష, కార్యదర్శులుగాను, శ్రీ డి. సత్యనారాయణ శ్రీ టి. రామస్వామి సహాయ కార్యదర్శులుగాను, శ్రీ సీతారామస్వామి కోశాధికారిగాను, మరి నలుగురు కార్యవర్గ సభ్యులుగాను ఏకగ్రీవంగా ఎన్నికయారు. జిల్లా కౌన్సిలర్లుగ శ్రీ ఏ. శీతారామేశ్వరరావు, శ్రీ ఎన్. అప్పారావు ఎన్నికయ్యారు.

రాజాం సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘం

రాజాం, ఏప్రిల్ 9— శ్రీకాకుళం జిల్లా రాజాం సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ కౌన్సిల్ సమావేశం జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ మార్పు బాలకృష్ణమ్మ అధ్యక్షతన ఇటీవల జరిగింది. జిల్లా సంఘం సహాయ కార్యదర్శి శ్రీ ఏ. నాగభూషణరావు హాజరైనారు. బడ్జెటు తెలిపారు. అంతకు ముందు జరిగిన ప్రతినిధులసభకు శ్రీ పార్థసారథి అధ్యక్షత వహించారు.

సమితి సంఘానికి అధ్యక్షులుగా శ్రీ ఎల్ అదినారాయణ, కార్యదర్శిగా శ్రీ ఎన్. రామయ్య, మరికొంతమందిని సభ్యులుగా మూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఏలూరులో పశ్చిమ గోదావరి జిల్లా వేసవి రాజకీయ పాఠశాల నిర్వహణ సందర్భంలో మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, పి. సి. సి. కార్యదర్శి శ్రీ ఎల్. లక్ష్మణదాసు

సుడికొండలో ఫారెస్ట్ గార్డులకు శిక్షణ

కాకినాడ, ఏప్రిల్ 9—సుడికొండ ఫారెస్ట్ గార్డ్స్ స్కూల్‌లో ఇటీవల జరిగిన సభకు జిల్లా కలెక్టర్ శ్రీ అబదుల్లా వయీద్ అధ్యక్షత వహించారు. జిల్లా ఫారెస్టు ఆఫీసర్ శ్రీ సుబ్బారావు అతిథులకు స్వాగతంచెప్పారు. శ్రీ భాస్కరరావు నివేదికను చదివారు. వాతావరణం, వర్షపాతాలలో మార్పు కలగకేయరంద్వారా చేళ ఆర్థిక పరిస్థితిపై అదవుల తమ ప్రభావాన్ని చూపుతాయని ఆయన వివరించారు. ఫారెస్టు గార్డు లందరికీ శిక్షణ నివ్వడానికి ఒక పథకాన్ని 1959 లో రూపొందించారు. సంవత్సరానికి 120 మందికి శిక్షణ నిస్తారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు ఉపన్యసిస్తూ ప్రభుత్వం అడవుల ప్రాముఖ్యతను గుర్తించినట్టు కనిపించడంలేదన్నారు. శ్రీ ఏ రామకృష్ణ శిక్షణ పొందిన వారికి పర్దిపిత్లెల్ల విద్యాశాఖ. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ సత్యనారాయణరావు బహుమతి ప్రదానం కావించారు శ్రీ వరదరాజు వందన సమర్పణ చేశారు.

విజయనగరంలో శ్రీ బల్లేపల్లి గోదావరిరాజు కాలధర్మం

విజయనగరం, ఏప్రిల్ 9— శ్రీ బల్లేపల్లి గోదావరిరాజు (61) ఇటీవల ఇక్కడ తమ స్వగృహమందు హృద్రోగంవల్ల కాలధర్మం చెందారు. ఈయన స్థానిక మ్యునిసిపల్ హైస్కూల్‌లో ఫస్టు అసిస్టెంట్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. మృతికి ముందు కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శిగా వున్నారు. ఈయనకు భార్య, నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కలరు.

"నాట్యకళోద్ధారక"

శ్రీ కె. వెంకటసుబ్బయ్యచౌదరికి గుంటూరులో బిరుదు ప్రదానం

గుంటూరు, ఏప్రిల్ 9— స్థానిక ఆంధ్ర విజ్ఞాన లలిత కళాపరిషత్ ఆధ్వర్యాన ఇక్కడి మాజేటిగురవయ్య హైస్కూల్‌లో ఇటీవల కవి, పండిత, నట, గాయక పదస్సు జరిగింది. ఉదయం శ్రీ అగ్రజ వెంకటేశ్వరశాస్త్రి శాస్త్రోక్తంగా పూజావిధిని నిర్వహించారు. సాయంత్రం నాదస్వర విద్వాంసులు శ్రీ యెనమదల వెంకటస్వామి బృందంవారు కచ్చేరి జరిపారు.

కవి, పండిత, నట, గాయక పదస్సుకు రిజిస్ట్రేడ్ జిల్లాజడ్జి శ్రీ దాది గోవిందరాజులు నాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ సుంకర కవకాలావు పదస్సును ప్రారంభించారు. శ్రీ భేతవపల్లి శ్రీహరి వేద ప్రవచనం గావించారు. పరిషత్ కార్యదర్శి శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు లక్ష్యాలను వివరించారు. పరిషత్ అధ్యక్షులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ స్వాగత వచనాలు పలికారు. శ్రీ కర్పూరపు రామకృష్ణమూర్తి శ్రీ కె. రామయ్య కంపెనీవారు పదస్యులకు దండల తాంబూల ఫలాల నొసగి సత్కరించారు. శ్రీపోలూరి వెంకటసుబ్బయ్యసిద్ధాంతి సంభాషణం గావించారు. శ్రీయుతులు భీమనాథం అయ్యపరెడ్డి, నిడుపాముల సీతారామయ్య బూర్గు విశ్వనాథం సోదరులు, దోర్లపల్లి గురుమూర్తి పదస్యులకు పంచాంగాలు పంచిపెట్టారు.

శ్రీ మాజేటి వి. ఆర్. శ. ముఖ్యుల సౌజన్యంతో శ్రీయుతులు వాసిరెడ్డి వెంకటసుబ్బయ్యచౌదరి, చతుర్వేదుల సత్యనారాయణశాస్త్రి, పాగి వెంకటేశ్వరరావు, తురగ పుండరీకాక్షుడుగార్లను పుష్పమాలాలంకృతులు గావించి ఎండిన కొబ్బరాల నొసగి సత్కరించారు. అనంతరం శ్రీయుతులు కొత్తూరి రామయ్య, వేలూరి శివరామశాస్త్రి, పన్నబడా కోటేశ్వరరావుగార్ల సౌజన్యంతో ఆడియించిన మూడుసేల "శ్రీ వెంకటేశ్వర మహాత్మం" ప్రతులను పదస్యులకు పంచిపెట్టారు. కార్యదర్శి శ్రీ రామలింగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

బిరుదు ప్రదానోత్సవం

మరుసటి రోజున వైభోపేతంగా పంచమి 11 వ వార్షికోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంలో జరిగిన సభకు జిల్లా కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. సభ ప్రారంభంలో పరిషత్ అధ్యక్షులు శ్రీ జె. వైనారాయణ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు పరిషత్ కార్యక్రమాలను విపులీకరించారు.

సభాధ్యక్షులు శ్రీ శ్రీనివాసాచారి మాట్లాడుతూ, గుంటూరులో ఆధునిక పద్ధతులతో కూడిన నాటకశాల నిర్మాణం త్వరలో జరుగవచ్చునని ఆశాభావం వెలిబుచ్చి శ్రీ కాకుమంచి వేంకటసుబ్బయ్య చౌదరివంటి కళాప్రియుల సహకారం అందుకు ఎంతో అవసరమన్నారు.

పరిషత్ తరపున అధ్యక్షులు శ్రీ యజ్ఞనారాయణ శ్రీ సుబ్బయ్యచౌదరిని పుష్పమాలాలంకృతులు గావించి మూతన వస్త్రాలతో "నాట్యకళోద్ధారక" బిరుదు ప్రదానం జరిపి ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ రామలింగేశ్వరరావు బిరుదు ప్రదాన అభినందన పత్రం చదివారు.

శ్రీ చౌదరి సమాధానమిస్తూ పరిషత్ చేస్తున్న కృషిపట్ల తమ హర్షం వెలిబుచ్చి, కార్యదర్శిగా, సటుడుగా తన జీవితాన్ని కళాసేవకు అంకితంచేస్తున్న శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు సేవను అభినందించారు. పరిషత్తుకు స్వంతభవన నిర్మాణం అవసరమన్నారు.

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ శ్రీ కాకుమంచి వెంకట సుబ్బయ్య సేవాపరాయణతను, గుణగణాలను సింహావలోకనం చేశారు. అనంతరం శ్రీ కాకుమంచి వెంకటసుబ్బయ్యచౌదరి సౌజన్యంతో ప్రసిద్ధకవులు శ్రీ ఓటూరి సత్యనారాయణను పుష్పమాలాలంకృతులు గావించి ఎండిన కొబ్బరాలు నొసగి మాటవరసకు నిచ్చి సత్కరించారు.

అనంతరం శ్రీ ఓటూరి సత్యనారాయణ రచించిన "ధరణి శివాజీ" నాటకాన్ని హరిప్రసాదరావు నాట్యకళా కేంద్రం వారు రవీంద్రభారతిలో ప్రదర్శించారు. ప్రదర్శన ప్రారంభంలో శ్రీమతి శ్రీదేవి లలిత సంగీతం వినిపించారు. శ్రీ వేదాల వేంకటప్పలాచార్యులు "సైరంధ్రి" ఏకపాత్రాభినయం చేశారు. కార్యదర్శి శ్రీ రామలింగేశ్వరరావు వందన సమర్పణ గావించారు.

సంస్కృతం రాజభాష అయితే...

అది భ్రష్టమౌతుందని ఏలూరు సభలో శ్రీ పైడిపాటి ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, ఏప్రిల్ 9—"ఆంధ్రప్రభుత్వం తెలుగును రాజభాష చేయడంవల్ల తెలుగు, సంస్కృత భాషలను అభ్యసించవలసిన అవసరం ఎక్కువ కలిగింది. ఆంధ్రవండితులు ఉపాధ్యాయులుగానే కాక ఇతర ఉద్యోగాలలో కూడా నియమించబడవచ్చు. సంస్కృతం రాజభాష కావడం సంతోషకరమే అయినా అది భ్రష్టత్వమే అవకాశం అలా చేయడం వల్ల ఎక్కువ అవుతుంది ప్రాకృతాలు అలా సంస్కృతంలోనుంచి పరిణామం చెందినవే" అని స్థానిక ఎ. వి. ఆర్, సంస్కృత కళాశాలలో మొన్న "కవిసమ్మేళ" శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి వావంత నవరాత్రోత్సవ సందర్భంలో అభిభాషించారు. సభకు శ్రీ పేరి వెంకటేశ్వరశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ కొల్లి అనంత పద్మనాభశాస్త్రి వేదాంతం గురించి, శ్రీమాన్ శ్రీనివాసాచార్యులు సంస్కృతం రాజభాషను చేయడాన్నిగురించి ప్రవచించారు. కాలేజి కరెస్పాండెంట్ శ్రీమాన్ అప్పలాచార్యులు అభివందనలు తెలిపారు.

తెనాలిలో శ్రీ చంద్రమౌళి సన్మానసంఘం ఏర్పాటు

తెనాలి, ఏప్రిల్ 9— శ్రీ కల్లూరి చంద్రమౌళి ఇక్కడ ఈ నెల 25వ తేదీన సన్మానించడానికి ఒక సన్మానసంఘం ఏర్పాటయింది. దీనికి శ్రీ తన్నీరు శ్రీరాములు అధ్యక్షులు. శ్రీ చంద్రమౌళి స్నేహితులు, లలితమాధుర సన్మానసభలో పాల్గొనవలసి, అలా స్వయంగా పాల్గొనలేనివారు శుభ సందేశాలను పంపాలని సన్మాన సంఘంవారు విజ్ఞప్తి చేస్తున్నారు. సన్మాన సందర్భంగా ప్రచురించే సావనీర్‌లో ఈ శుభ సందేశాలను పొందుపరుస్తారు.

మ్యాన్స్‌ఫీల్డ్ కండ బలంగల టైర్



అధిక బలం, అధిక భద్రత, అధిక మైళ్ల నడక కోసం

ట్రక్ టైర్ మంచి మీకు ముఖ్యంగా కావలసింది ఏమిటి? దృఢత్వం, గట్టితనం...కండబలం! మ్యాన్స్‌ఫీల్డ్ కావండి—కండబలం గల టైర్. □ ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ తన ప్రత్యేక ధర్మ వహించి ఉదుతుంది. ప్రమాదమును నివారించి యుండుటకు, అందితమైన శోరవత్వము అధిక బలము...అధిక భద్రత, అధిక మైళ్లనడక. ఎక్కువసార్లు రీట్రెడ్ చేయు అవకాశం, అధిక తరుపున మోసే శక్తి నవకూర్చబడుచున్నది. మ్యాన్స్‌ఫీల్డ్ టైర్లు అనేక వివిధరకములు ట్రక్కులు, 'మల్టి స్టెంగర్', 'స్టెంగర్', బస్సుకు 'ట్రక్ టైర్', ఇంకా మ్యాన్స్‌ఫీల్డ్ కలిగిన మోటార్ సైకిళ్లకు, తేలిక టైర్లు కలవు.

ప్రత్యేకంగా రీసోర్స్ చేయబడిన షోల్డర్: అత్యధిక భద్రత, దీర్ఘకాల మన్నిక కోసం. ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ టైరు కన్నా నిర్మాణమందలి శోటలేదు గ్యారంటీ ఇవ్వబడినది.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఎ. వారి సహకారంతో మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చేత నిర్మాణంచబడినవి.

ఈ సరికొత్తమయిన టైర్ విశిష్టత అనుభవము గల కంపెనీ

MRF

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 15

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1965 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.1964. No relaxation for *others save in exceptional circumstances; and will in no case be relaxed beyond a limit of three years.* Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23 × 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.1964. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview.

Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 p (Rs. 1.87 p for Scheduled Castes and Scheduled Tribes) 10th May, 1965 (24th May, 1965 for applicants from abroad).

Post at S. No. 6 permanent. Posts at S. Nos. 7 and 12 permanent but appointment on temporary basis. Post at S. No. 8 temporary (likely to become permanent), but appointment on temporary basis. Posts at S. Nos. 1, 2, 3, 5 and 16 temporary, but likely to be made permanent. Posts at S. Nos. 9, 10, 11, 13, 14, 15, 17 and 18 temporary but likely to continue. Post at S. No. 4 temporary.

Post at S. No. 17 and one post at S. No. 2 reserved for Scheduled Castes/Scheduled Tribes; Posts at S. Nos. 9, 10 and 11, one post each at S. Nos. 1 and 3, and two posts at S. No. 18 reserved for Scheduled Castes; one post each at S. Nos. 3 and 18 reserved for Scheduled Tribes; if such suitable candidates available otherwise treated as unreserved.

1. TWO SENIOR ARCHITECTS, DEPARTMENT OF COMMUNICATIONS (P & T BOARD). Pay Rs. 1300—60—1600—100—1800. Age 45 years & below. Qualifications essential (i) Degree in Architecture of a recognised University/Institution, or equivalent. (ii) About seven years' experience in a responsible capacity in the architectural design of public buildings, residential flats and structures and knowledge of town planning. Specimen of work done independently is required to be submitted as evidence of practical experience.

2. THREE ARCHITECTS, DEPARTMENT OF COMMUNICATIONS (P & T BOARD). Pay Rs. 700—40—1100—50/2—1250. Age 45 years & below. Qualifications essential (i) Degree in Architecture of a recognised University/Institution or equivalent. (ii) About five years' experience in a drawing office or Architectural firm.

3. FIVE ASSISTANT ARCHITECTS, DEPARTMENT OF COMMUNICATIONS (P & T BOARD). Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years & below. Qualifications essential (i) Degree in Architecture of a recognised University/Institution, or equivalent. (ii) About two years' experience in a drawing office or Architectural firm.

4. ONE PRINCIPAL SCIENTIFIC OFFICER, RESEARCH & DEVELOPMENT ORGANISATION, MINISTRY OF DEFENCE. Pay Rs. 1100—50—1200—100—1500. Age preferably below 45 years, for all including Government servants. Qualifications essential: Degree in Aeronautical Engineering (Post-graduate training preferable) with broad and sufficient practical experience in aircraft design and production.

5. THREE SENIOR SCIENTIFIC OFFICERS, GRADE I, RESEARCH & DEVELOPMENT ORGANISATION, MINISTRY OF DEFENCE. Pay Rs. 700—50—1250. Age preferably below 40 years, for all including Government servants. Qualifications: essential For one post (i) Doctorate or Master's degree in Aeronautical Engineering. (ii) Adequate experience in aircraft design and manufacture and knowledge of General Aerodynamic and structural problems associated with transonic and supersonic aircraft design. For 2nd post (i) Doctorate or Master's degree in Electronics. (ii) Adequate experience in the design, research and development of aviation electronic equipment. For 3rd post (i) Doctorate or Master's degree in Aeronautical Engineering/Mechanical Engineering with specialisation in the field of propulsion. (ii) Adequate experience in the design, research and development of jet engines and propulsion systems.

6. ONE LECTURER IN MECHANICAL ENGINEERING, DEPARTMENT OF ENGINEERING, INDIAN SCHOOL OF MINES, DHANBAD, MINISTRY OF EDUCATION. Pay Rs. 400—400—450—30—600—35—EB—35—950. Age 35 years & below. Qualifications essential (i) Degree in Mechanical Engineering of a recognised University, or equivalent. (ii) At least two years' of Professional experience, consisting of partly or wholly either Industrial experience in a mechanical engineering section of an Establishment of repute or experience of Teaching of Mechanical Engineering subject up to degree standard.

7. ONE POST IN CATEGORY B OF CENTRAL HEALTH SERVICE, CLASS I (POST OF PROFESSOR OF MATERNITY & CHILD WELFARE, ALL INDIA INSTITUTE OF HYGIENE & PUBLIC HEALTH, CALCUTTA), MINISTRY OF HEALTH. Pay Rs. 1300—60—1600 plus non-practising allowance @ 25% of pay. Private practice of any kind not allowed. Age 50 years & below. Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Post-graduate qualification in Maternity & Child Welfare, e.g., M.D. (Midwifery & Gynaecology), M.R.C.P., D.M. & C.W., or equivalent. (iii) Twelve years' standing in the profession including five years' teaching experience as Reader/Assistant Professor/Senior Lecturer in Maternity & Child Welfare in a medical teaching institution. (iv) Extensive practical and administrative experience in the field of medical relief/medical education/medical research or Public Health Organisation.

8. ONE POST IN CATEGORY D OF CENTRAL HEALTH SERVICE, CLASS I POST OF MEDICAL OFFICER OF HEALTH (PATHOLOGY), RURAL HEALTH TRAINING CENTRE, NAJAFGARH, DELHI, MINISTRY OF HEALTH. Pay Rs. 425—25—450—30—600—35—705—EB—35—950 plus non-practising allowance @ 25% of pay subject to a minimum of Rs. 150 p.m. Private practice of any kind not allowed. Age 35 years & below. Qualifications essential (i) A medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Post-graduate qualification in Public Health e.g., M.P.H., D.P.H., D.T.M & H., or equivalent.

9. TWO GEOPHYSICISTS, INDIAN BUREAU OF MINES, MINISTRY OF STEEL AND MINES. Pay Rs. 700—50—1250. Age 40 years & below. Qualifications essential (i) Master's degree in Applied Physics or in Geophysics from a recognised University or Institute. (ii) About five years' experience in Geophysical work such as bore hole logging by resistivity, gamma-ray, etc. including experience in prospecting of mineral deposits by various geophysical methods.

10. ONE ASSISTANT MINERAL TECHNOLOGIST (PHYSICAL ANALYSIS), INDIAN BUREAU OF MINES, MINISTRY OF STEEL & MINES. Pay Rs. 400—40—800—50—950. Age 35 years & below. Qualifications essential (i) M.Sc. in Physics of a recognised University. (ii) About three years' experience in the Physical testing of minerals or mineral utilisation or spectroscopy. (iii) Experience in X-Ray spectrography.

11. TWO JUNIOR MINING GEOLOGISTS, INDIAN BUREAU OF MINES, MINISTRY OF STEEL & MINES. Pay Rs. 400—40—800—50—950. Age 35 years & below. Qualifications essential (i) Master's or equivalent Honours' degree in Geology or Applied Geology from a recognised University or Institute. *OR* Diploma of Indian School of Mines & Applied Geology, Dhanbad, or equivalent. (ii) Training in different aspects of prospecting for minerals and utilisation of minerals. (iii) About three years' experience in detailed prospecting and proving of minerals specially lead, zinc, copper, coal, iron and sulphur.

12. ONE ASSISTANT FRUIT PRESERVATION OFFICER, HORTICULTURE DIVISION, I.A.R.I., NEW DELHI. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years & below. Qualifications essential (i) Master's degree in Horticulture or Chemistry or Agricultural Chemistry or Biochemistry or Agriculture or Technology or Associate I.A.R.I. in Agricultural Chemistry. (ii) About two years' research experience in Biochemistry or canning and preservation of fruits and vegetables as evidenced by published papers.

13. ONE RESEARCH ASSISTANT IN PLANT PHYSIOLOGY, CENTRAL TUBER CROPS RESEARCH INSTITUTE, TRIVANDRUM, MINISTRY OF FOOD AND AGRICULTURE. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years & below. Qualifications essential: Master's degree in Plant Physiology or Agriculture/Botany with specialisation in Plant Physiology or Associate I.A.R.I. in Plant Physiology.

14. TWO RESEARCH ASSISTANTS IN AGRONOMY, CENTRAL TUBER CROPS RESEARCH INSTITUTE, TRIVANDRUM, I.C.A.R., MINISTRY OF FOOD & AGRICULTURE. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years & below. Qualifications essential: Master's degree in Agronomy or Agriculture with specialisation in Agronomy of a recognized University or Associate I.A.R.I. in Agronomy, or equivalent.

15. ONE SENIOR RESEARCH ASSISTANT (PLANT BREEDING & AGRONOMIC PORTION), PLANT INTRODUCTION DIVISION, I.A.R.I., NEW DELHI. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years & below. Qualifications essential: M.Sc. in Botany or Agricultural Botany with specialisation in Plant Breeding and Genetics or Associate I.A.R.I. in Genetics and Plant Breeding.

16. ONE SENIOR SCIENTIFIC OFFICER (GRADE II) (STATISTICIAN), DIRECTORATE GENERAL OF EMPLOYMENT AND TRAINING, MINISTRY OF LABOUR & EMPLOYMENT. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 45 years & below. Qualifications essential (i) At least Second Class Master's degree in Statistics from a recognised University, or Post-graduate diploma in Statistics from a recognised Institution. (ii) About three years' experience in the application of Statistics to psychomelonics or psychological research.

17. ONE LEGAL ASSISTANT, LEGAL AND TREATIES DIVISION, MINISTRY OF EXTERNAL AFFAIRS. Pay Rs. 210—10—270—15—300—EB—15—450—EB—20—550. Age 35 years & below. Qualifications essential: Degree in Law of a recognised University.

18. 20 DEPUTY SUPERINTENDING SURVEYORS, SURVEY OF INDIA, MINISTRY OF EDUCATION, [THOSE WHO HAVE APPLIED FOR THE POSTS OF 50 OFFICER SURVEYORS (CLASS II, Rs. 360—900) IN RESPONSE TO ADVERTISEMENT NO. 6, ITEM (I), PUBLISHED ON 6-2-65, WILL BE CONSIDERED FOR THE PRESENT POSTS ALSO AND THEREFORE THEY NEED NOT APPLY AGAIN]. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 25 years & below, for all including Government servants. Relaxable for departmental candidates up to 28 years (33 years for Scheduled Castes/Scheduled Tribes). Qualifications essential: Degree in Civil Engineering (or any other branch of Engineering with Surveying as one of the subjects, evidence of which should be produced with the application), or equivalent.

**C

"మస్త్! మస్త్! అమ్మాయి అద్భుతంగా ఆడుతుంది-పాడుతుంది" ఒక్కసారి చూస్తే మీకూ అదే చింత! అదే వింత!

6 వ వారం

డి.వి.ఎస్.ప్రొడక్షన్స్ వారి

మంగమ్మ శపథం

దర్శకత్వం: బి.విఠలాచార్య ✦ నిర్మాత: డి.వి.ఎస్.రాజు

రచన: జంధ్యాల సముద్రాల సంగీతం: టి.వి.రాజు పాటలు: సి.నారాయణరెడ్డి, కొసరాజు

ఆంధ్ర	సీడెడ్	నైజాం	మైసూరు	నార్త్ ఇండియా	చిత్తూరుజిల్లా
పూర్ణా	ఎస్.ఎడి	ఉషా	సదరన్ మూవీస్	వాణీ పిక్చర్స్	జ్యోతి ఫిలింస్ (పలమనేరు)

MAYA STUDIO KETN

క్రీడాభిరామం

విజయవాడలో డేవిస్ కప్ పోటీలు నేడే ప్రారంభం

విజయవాడ, ఏప్రిల్ 9— డేవిస్ కప్ "బి" జోన్ ప్లేఆఫ్స్‌లో వియత్నాం జట్టును ఇండియా ఓడించడం అంత సులభంకాదని పరిశీలకులు భావిస్తున్నారు.

వియత్నాం అగ్రశ్రేణి ఆటగాడు వోవాన్‌బే నుంచి భారతీయ క్రీడాకారులు తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొనవలసి వుంటుందని అనుకొంటున్నారు.

లూ హవాంగ్ దక్ కూడా ఉత్తమశ్రేణి ఆటగాడని అనుకొంటున్నారు. కడచిన ఏడాది జాయ్‌ముర్తీ వోవాన్‌బేను వరుసగా మూడు సెట్స్‌లో ఓడించాడు.

వోవాన్ బేకు స్వల్పంగా గాయం

ముగ్గురు వియత్నాం ఆటగాళ్ళు నిన్న ఉదయం జింఖానా కోర్టులోను, సాయంత్రం ఆసీనర్స్ క్లబ్‌లోను ప్రాక్టీస్ పెట్టారు. ఈ సందర్భంలో వోవాన్‌బే జారిపడడంతో అతని కుడి చేతి చిటికినవ్రేలుకు స్వల్పంగా గాయం తగిలింది.

వియత్నాం కెప్టెన్ వ్యాఖ్య

ఇండియాలో టెన్నిస్ ప్రమాణాలు ఉన్నతమైనవని వియత్నాం జట్టు కెప్టెన్ ఎక్స్‌వాన్ నిన్న ఉదయం ఇక్కడ పత్రికలవారితో చెప్పారు.

విదేశాలకువెళ్ళి తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకొనడానికి, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనడానికి భారతీయ క్రీడాకారులకు అపారమైన అవకాశాలు కలవని ఆయన అన్నారు.

తమ టెన్నిస్ అసోసియేషన్‌కు విదుల కొరతవల్ల భారతీయ క్రీడాకారులకు వున్న అవకాశాలు తమకు లేవని ఆయన అన్నారు. ప్రస్తుతం వియత్నాం క్రీడా మంత్రిత్వశాఖ టెన్నిస్ ఆటగాళ్ళకు సాధ్యమైనంత ఎక్కువ ప్రోత్సాహమిస్తున్నదని, అయినప్పటికీ ఇది చాలదని ఆయన అన్నారు.

తమదేశంలోని వ్రయివేట్ పారిశ్రామికులు హోచిమిన్ నగరంలో ఎక్కడో టెన్నిస్ ప్రమాణాలు పెరగడానికి ఆ శాఖకు పుష్కలంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారని ఆయన అన్నారు.

వియత్నాం డేవిస్ కప్ పోటీలలో మొట్టమొదటిసారిగా క్రీడాకారుడే ప్రవేశించినదని ఎక్స్‌వాన్ అన్నారు.

సైగాన్‌లో వియత్నాం ఇండియా 5-0 తేడాతో ఓడించింది.

వియత్నాంలో టెన్నిస్ సిమెంట్ కోర్టులలో ఆడతారని, జింఖానా "క్లే" కోర్టు పైవాటికంటె వేగంగా ఆడడం సాధ్యమని ఆయన అన్నారు.

విజయవాడలో ఎండవేడిమి తమదేశంలోని వేడికంటే హెచ్చుగా వున్నదని తమ దేశంలో ఉష్ణోగ్రత సుమారు డిగ్రీలకు మించదని వియత్నాం జట్టు కెప్టెన్ అన్నారు.

వియత్నాం టెన్నిస్ ఆటగాళ్ల పరిచయం

వోవాన్‌బే: నెం 1 సింగిల్స్ ఆటగాడు వయస్సు 34 సంవత్సరాలు. ఏడు సంవత్సరాలు వియత్నాం జాతీయ ఛాంపియన్ షిప్ గెల్చుకున్నాడు. పోలీసు ఉద్యోగి.

లూహాంగ్‌దుక్: వియత్నాం నెం 2 ఆటగాడు, 1962లో జాతీయ ఛాంపియన్ షిప్ గెలుచుకున్నాడు. వయస్సు 22 సంవత్సరాలు. వ్రయివేట్ ఉద్యోగి. అతని సోదరుడు లూహాన్ హవాన్ 1958 లో మలేషియా జూనియర్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్నాడు.

లూహాన్ థాన్: వియత్నాం నెం 3 సింగిల్స్ ఆటగాడు. వోవాన్‌బే తరువాత డబుల్స్ పోటీలలో జాతీయ ఛాంపియన్ షిప్ గెలుచుకున్నాడు. వయస్సు 28 సంవత్సరాలు. అతడు కూడా పోలీసు ఉద్యోగే.

మూడు వేల మంది తిలకించడానికి వీలుగా ఏర్పాట్లు

రేపు జరగనున్న ఈ పోటీలను తిలకించడానికి మూడువేల మంది ప్రేక్షకులకు ఏర్పాట్లు చేశారు. వీరిలో 1,500 మందికి కుర్చీలు 1,500 మందికి గ్యాలరీలు ఏర్పాటు చేశారు.

ఆసియన్ బాడ్మింటన్ పోటీలు

మలేషియా ప్రధానిని ఆహ్వానించాలని నిర్ణయం

లక్నో, ఏప్రిల్ 9— అక్టోబర్ 30 నుంచి నవంబర్ 14వ తేదీవరకు ఇండియాలో జరగనున్న ఆసియన్ బాడ్మింటన్ పోటీలకు హాజరు కావలసిందిగా మలేషియా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్‌ను ఆహ్వానించడానికి ఆసియన్ బాడ్మింటన్ కమిటీ నిర్ణయించింది.

శ్రీ టుంకు అబ్దుల్ రహ్మాన్ ఆసియన్ బాడ్మింటన్ సమాఖ్య ప్రస్తుత అధ్యక్షుడు.

ఉపరాష్ట్రపతిని ఇవ్వడానికి భారత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిని ఆహ్వానించాలనికూడా ఈ కమిటీ నిర్ణయించింది.

నవంబర్ 14 వ తేదీన జరిగే ముగింపు ఉత్సవానికి అధ్యక్షత వహించవలసిందిగా రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కోరడానికి నిర్ణయించారు.

ఈ పోటీలలో ఉత్తరప్రదేశ్ క్రీడాశాఖ అధ్యక్షుడు శ్రీ సి. బి. గుప్తా అధ్యక్షత వహిస్తారు.

ఈ పోటీలను నిర్వహించడంలో నష్టం వచ్చిన పక్షంలో దాన్ని భరించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరాలనికూడా ఈ కమిటీ నిర్ణయించింది.

ధరవరలు

విజయవాడ, ఏప్రిల్ 9—

బులియన్ మార్కెట్

బంగారం 1 కిలో గ్రా	275.00
,, 10 గ్రా	2.80

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	280.00
పాతవి	300.00
రాజమండ్రిలో కొత్తవి	210.00
పాతవి	280.00
అమలాపురంలో కొత్తవి	210.00
పాతవి	270.00
పాలకొల్లులో కొత్తవి	220.00
పాతవి	280.00

అపరాలు

కందులు 100 కిలో గ్రా	88.0[illegible]
మినుములు	56.00
పెసలు	81.00
శనగలు కొత్తవి	115.00
వేరుశనగకాయ కొత్తవి	73.91
వేరుశనగపప్పు	112.50
వేరుశనగ నూనె	232.50

బియ్యం ధరలు

[illegible] (క్వింటాలు)	[illegible]
[illegible]	[illegible]

నూనెల ధరలు

[illegible]	[illegible]
[illegible] (క్వింటాలు)	88.[illegible]

ఈ చిత్రం పెద్దలకు మాత్రమే

ఇంతవరకు మీరు కని, వని ఎరుగని సస్పెన్సుతో నిండిన కమనీయ చిత్రం!

మరల, మరల వినాలనిపించే విన్నతరువాత పాడాలనిపించే మధురమైన పాటలుగల చిత్రం!!

మొదటినుండి చివరివరకూ మిమ్మల్ని అబ్బురపరిచే ఫొటోగ్రఫీ గల చిత్రం!!!

నేడే మ్యాట్నీతో ప్రారంభం!

నవరంగ్ - విజయవాడ పూర్ణా - వైజాగ్
వీరభద్ర - రాజమండ్రి నాజ్ లిటిల్ బిగ్ - గుంటూరు
(ఎయిర్ కండిషన్డ్)

KISHORE SAHU PRODUCTIONS PVT. LTD.

MANOJ KUMAR
KUMUD CHHUGANI
NANDINI



PRODUCED & DIRECTED BY KISHORE SAHU
MUSIC SALIL CHOWDHURY

కిషోర్ సాహు వారి

పూనమ్ కి రాత్

మనోజ్‌కుమార్, కుముద్‌చుగాని, నందిని, శివకుమార్, రవీంద్ర బెనర్జీ, రాజేంద్రనాథ్ మొ॥

ఛాయాగ్రహణం: మార్షల్ బ్రగంజ సంగీతం: సలీల్‌చౌదరి దర్శకత్వం: కిశోర్‌సాహు

పూర్ణా ప్రొడక్షన్స్ రిలీజ్

SUVARAN

తెలుగు తెరకొక క్రొత్త వెలుగు

మధ్యాహ్నం 2-45 గంటల ఆటతో ప్రారంభం

నవ నవోదయ విశ్వజనీన చిత్రం

కురవంజి

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: శ్రీధర్ ✦ నిర్మాత: విశ్వేశ్వరరావు B.Sc.



ఆంధ్ర: ప్రీమియర్, సీడెడ్: జయలక్ష్మి, నైజాం: వాణి.

SUCCESS

BRP

ఈ దిగువ కేంద్రాలలో

విజయవాడ	-	శ్రీ మారుతీ సినిమా
విజయనగరం	-	శ్రీకృష్ణ సినిమా
విశాఖపట్టణం	-	విజయా పిక్చర్ ప్యాలెస్
రాజమండ్రి	-	శ్రీ వెంకటేశ్వర టాకీస్
ఏలూరు	-	శ్రీ వెంకటేశ్వర టాకీస్
భీమవరం	-	వెల్‌కం టాకీస్
తెనాలి	-	వీనస్ పిక్చర్ ప్యాలెస్
గుంటూరు	-	శ్రీ కృష్ణ మహల్
నెల్లూరు	-	న్యూఖాకీ పిక్చర్ ప్యాలెస్
గుడివాడ	-	శ్రీనివాస సినిమా
పాలకొల్లు	-	లీలామహల్

16-4-65 నుండి

హైదరాబాద్ - రీగల్ & రహాల్ మహల్‌లలో

విడుదల

ఒక్క మనవి: ఈ చిత్రాన్ని చూస్తున్నంతసేపూ 10-12 సంవత్సరాల వయసులోపు మీ పిల్లలను మీకు దగ్గరగా కూర్చోబెట్టుకోండి.

Printedand Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao.